గతాన్ని మరిచి,
వర్తమానం బాగుందని,
కళ్ళు నెత్తికెక్కితే,
భవిష్యత్తు కూడా అలాగే
ఉంటుందనుకోవడం
అవివేకం..

TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 21 గురువారం, జనవరి 22, 2026 , పేజీలు - 12 వెల : 2/-

## ఐరోపా దేశాల తీరుపై
# ట్రంప్ అసహనం

● అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం
● గ్రీస్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్




**దావోస్,21 :** ఐరోపా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు.

మిగతా2లో...

## జనసేన కార్యకర్త
# ఇంటికి పవన్

● ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి పరామర్శ ● ప్రమాదబీమా చెక్కు అందచేత



**విజయవాడ, 21 :** రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసేన కార్యకర్త వసంతరాయలు కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. పార్టీ

మిగతా2లో...

## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా..?

● నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం ● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్,జనవరి 21 :** శ్రీరాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడే దమ్ము బీజేపీకి ఉందా అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని.. కాంగ్రెస్ తోనే నిజామాబాద్ అభివృద్ధి సాధ్యమని అన్నారు బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

మిగతా2లో...

## దావోస్ సదస్సుకు ఫాలో అప్
# హైదరాబాద్ సదస్సు

● వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సిఎం రేవంత్ ప్రతిపాదన ● వివిధ సంస్థలతో చర్చలు..ఎంవోయూలు ● వేయికోట్ల ● పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు ● హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం ● రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు



**హైదరాబాద్,జనవరి 21 :** వరల్డ్ ఎననామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం

మిగతా2లో...




## మున్సిపల్ ఎన్నికల వేళ
# 47 మంది కమిషనర్ల బదిలీ


- తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం

**హైదరాబాద్,జనవరి 21 :**మున్సిపల్ ఎన్నికలకు ముందు పలువురు కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉన్నవారిని, అలాగే ఒకే

మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికలకు
# మేం సిద్ధం

- స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం
- మీడియాతో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,జనవరి 21 :** మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. స్థానిక సమస్యల ఆధారంగానే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేస్తారని.. ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆధారాలు చూపలేక పోయారని అన్నారు. ఫార్ములా ఈ కేసులో దోషులుగా

మిగతా2లో...

## రాజకీయ ప్రయోగశాలగా
# సింగరేణి

● బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం ● అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం
● ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,జనవరి 21 :** సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ˳÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా2లో...

## 25న రథసప్తమికి తిరుమలలో
# ప్రత్యేక వాహన సేవలు

- ఆర్జిత సేవలతో పాటు, విఐపి దర్శనాలు నిలిపివేత



**తిరుమల,జనవరి 21 :** ఈ నెల 25న రథ సప్తమిని వైభవంగా నిర్వహిం చాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం తితిదే అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, తితిదే అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. రథ సప్తమి నేపథ్యంలో స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేశారు. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలూ నిలిపివేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. తిరుపతిలో జనవరి 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతోపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తితిదే తెలిపింది. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, లడ్డూలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ

మిగతా2లో...




## తెలంగాణలో
# వైద్యవిద్యకు పెద్దపీట

- అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**జగిత్యాల,జనవరి 21 :**
తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

మిగతా2లో...

## హైదరాబాద్‌లో
# తొలి స్విస్ మాల్

- దావోస్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డితో అవగాహన



**దావోస్,జనవరి 21 :**
ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భారత్-స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు.

మిగతా2లో...

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

(మొదటి పేజీ తరువాయి)

స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళ్తుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు. ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షింతంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు. ఏదిఏమైనా అమెరికా మాత్రం గ్రీన్‌లాండ్‌ను వదులుకోదు. ఇక నాటోకు మేము చాలా నిధులు ఇస్తున్నాం. కానీ, బదులుగా మెరికాకు ఏమాత్రం లబ్ధి చేకూరడం లేదు. యూరప్ సరైన మార్గంలో వెళ్లడం లేదు. కానీ, యూరప్ సంరక్షణకు అమెరికా ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుంది. అయితే.. వామపక్ష విధానాల కారణంగా యూరప్ శక్తిసామర్థ్యాలు దారుణంగా తగ్గిపోయాయి. గ్రీన్ ఎనర్జీ, భారీగా వలసలు.. ఆ ప్రాంతాన్ని ఘోరంగా దెబ్బతీశాయి' అని ట్రంప్ వెల్లడించారు.

## దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ. 1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్‌ఆర్‌ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యు ఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డ్టక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యు ఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.

## మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చెప్తోన్న గ్రీన్ కోతో దావోస్‌లో రేవంత్ చర్చలు జరుపుతున్నారని అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్, నేను ప్రచారం చేసేదేమీ ఉండదని.. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే అలోచనలో ప్రభుత్వం లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలేనన్నారు. మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నామని.. శివరాత్రి లోపలే మున్సిపల్ ఎన్నికలు ముగిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. బస్తీబాట కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసు కుంటున్నాం. పదేళ్లలో మేము చేసినవి.. కాంగ్రెస్ రెండేళ్లుగా చేయనివి గుర్తు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సర్వేలు, అభ్యర్థి బలాలు ఆధారంగా అభ్య ర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఎన్నికల్లో జనసేన సహా ఎవరైనా పోటీ చేయొచ్చు. క్షేత్రస్థాయిలో బలముంటే తప్పు.. స్థానిక ఎన్నికల్లో గెలవటం ఈజీ కాదు. జిల్లాలను ఎత్తేసే ప్రయత్నం జరుగుతుంది. జనగాం, నారాయణ పేట, వనపర్తి, సిద్దిపేట, సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల జిల్లాలను ఎత్తేస్తారనే ఆందోళన ఉంది .జిల్లాలు ఉండాలా.. పోవాలా..? అనేది మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా..? రేవంత్ రెడ్డి చేస్తోన్న తుగ్గగ్ పనులతో జంట నగరాల అస్థిత్వం దెబ్బ తింటుంది . సినిమా టిక్కెట్లు పెంచేది లేదని యూ టర్న్ తీసుకున్నారు. మున్సిపాలిటీల వారీగా బీఆర్ఎస్ ఇంచార్జ్‌లు నియమిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల కోసం ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ నియమించామని.. 8 ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశాలు పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాల తొలగిస్తారని ప్రచారం జరుగుతుంది. దీనితో చాలా చోట్ల ప్రజల్లో ఆందోళన ఉన్నదని కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలు చేసిన పట్టణాల్లో జిల్లాలు ఎత్తేసారు అనే భావనలో ఉన్నారు. ప్రజలు అంతా కూడా ఆందోళ నలో ఉన్నారు. జిల్లాల అంశాన్ని ప్రధాన అస్త్రంగా మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కో ఆర్డినేటర్లను పెడుతున్నాం. స్థానిక నాయకులు ఎవరికి టికెట్ ఇవ్వాలని డిసైడ్ చేస్తారు. ఎన్నికలు లేని నాయకులు, ఎమ్మెల్యేలను మున్సిపల్ ఎన్నికల దగ్గర ఇంచార్జ్ లుగా నియమిస్తాం. లోకల్ ఎన్నికలు కాబట్టి లోకల్ వాళ్లే ప్రచారం చేస్తారు. స్థానికత ఆధారంగా ప్రచారం నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడించారు. స్థానిక సమస్యలను ఎజెండాగా ముందుకు తీసుకొని ముందుకు వెళ్తాం. ముఖ్యమంత్రి హార్వర్డ్ వెళ్లి మంచిగా తిరిగి వస్తారు అనుకుంటున్నా. పఠాన్ చెరువు ఎమ్మెల్యే కూడా మా బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి అంటున్నారు. మేము కూడా అదే అంటున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ మారిన తర్వాత ఆయా నియోజకవర్గాలలో వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేస్తున్నారు. సింగరేణి పై మంత్రులు మాట్లాడడం లేదు. సింగరేణిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. ఒక్క వైపు ఫార్ములా ఈ అంటాడు. అందులో ఫ్రూవ్ చెయ్యి. ఇక్కడ ఫార్ములా ఈపై విచారణ అంటాడు. అక్కడ దావోస్‌లో గ్రీన్ కోతో చర్చలు జరుపుతున్నారు. ఒక్క దగ్గర మంచోళ్ళు అవుతారు. మరో దగ్గర చెడ్డోళ్లు అవుతారు ఎలా..? హైద్రాబాద్ కార్పొరేషన్ ఒక్కటే ఉండే మేమేం మార్చ లేదు. రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి. రేవంత్ రెడ్డి తుగ్లక్, సమాధానం చెప్పే వరకు ఆయన వెంబడి పడుతానాన్నరు. రేవంత్‌లో రాము ఉన్నాడు.. రెమో ఉన్నాడని కేటీఆర్ అన్నారు. ఉదాహరణకు సినిమా టికెట్లు పెంచం అంటాడు , మరోవైపు సినిమా టికెట్లు పెంచుతూ జీవో ఇస్తారు. సర్వాయి పాపన్న పేరు మీ ద జనగామ జిల్లా చేస్తాం అన్నారు కానీ ఇప్పుడు మళ్ళీ అదే జిల్లాను తొలగిస్తాం అన్నారు. అందుకే ఆయన రాము రెమో అని అన్నానని చెప్పుకొచ్చారు కేటీఆర్.

## మున్సిపల్ ఎన్నికల వేళ

(మొదటి పేజీ తరువాయి)

చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.వి.ఎన్. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఉమా మహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు., కె. సమ్మయ్య, సెక్షన్ ఆఫీసర్, సచివాలయం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కీర్తి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), చొప్పదండి మున్సిపాలిటీకి, టి. మనోహర్, మేనేజర్, రాయికల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎదులాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), హాలియా మున్సిపాలిటీ.నజీబ్, మేనేజర్, భూత్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), అమర్చింత మున్సిపాలిటీ.కె. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్.టి. రమేష్, మేనేజర్, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ జె. సంపత్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ములుగు మున్సిపాలిటీ. ఎం. రామచంద్రరావు, ఎంపీఓ, కల్లూరు మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).ఎం. మునావర్ అలీ, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), తిరుమలగిరి మున్సిపాలిటీ. జి. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), క్యాతనపల్లి మున్సిపాలిటీ. పి. చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), కొల్లాపూర్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ ఉత్తర్వులు తక్షనమే అమల్లోకి వచ్చాయి.



## సరూర్ నగర్ చెరువు పునరుద్ధరణ

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి 21 :** సీఎం ఆదేశాలతో సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రభుత్వ అనుమతితో హైడ్రా టేక్ ఓవర్ చేసిందని చెప్పారు. మార్చి నాటికి పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేస్తామన్నా రు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 150 ఎకరాల్లో ఉండే చెరువు ప్రస్తుతం 90 ఎకరాలే ఉందన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చెరువులోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## జనసేన కార్యకర్త ఇంటికి పవన్

(మొదటి పేజీ తరువాయి)

క్రియాశీల బీమా చెక్‌ను మృతుని కుటుంబానికి స్వయంగా అందజేశారు. ఈ మేరకు ఆయన కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం పెద చందాల గ్రామంలో బుధవారం పర్యటించారు. చందు వీర వెంకట వసంతరాయలు ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన జీవించి ఉండగానే అవయవదానానికి అంగీకరించారు. ఆయన మరణించినప్పటికీ ఆరుగురిలో సజీవంగా ఉంటారని పవన్ చెప్పారు. వారి కుటుంబానికి ప్రభుత్వం సహా తాను బాసటగా ఉంటానని పవన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారుపవన్‌తో పాటు ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, రామకృష్ణ, విక్కుర్తి శ్రీనివాస్.. వసంతరాయలు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జులైలో వసంతరాయలు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కుటుంబసభ్యులు వసంతరాయలు అవయవాలను దానం చేసి ఐదుగురికి కొత్త జీవితం ఇచ్చారు. అంత బాధలోనూ కుటుంబ సభ్యులు మంచి నిర్ణయం తీసుకున్నందుకు నా ధన్యవాదాలు. నేను స్వయంగా వారితో మాట్లాడి ధైర్యం చెప్పేందుకు వచ్చాను. వారి కుటుంబానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అండగా నిలబడ్డారు. ప్రభుత్వ పరంగా కూడా వారికి చేయూతను ఇవ్వాలని కలెక్టర్‌ను కోరాను. వసంతరాయలు బిడ్డకు వినికిడి లోపం ఉన్నందున ఆపరేషన్ ఉచితంగా చేయించేలా చర్యలు తీసుకుంటాం. టీటీడీ ద్వారా ఆస్పత్రిలో చికిత్సకు ఏర్పాట్లు చేస్తాం. నా రాక సందర్భంగా స్వాగతం పలికిన కూటమి నేతలందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

## 25న రథసప్తమికి తిరుమలలో ప్రత్యేక వాహన సేవలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రథసప్తమి రోజున వాహన సేవల వివరాలు.. ఇలావున్నాయి. తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం ఉంటుంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం తరవాత మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం నిర్వహిసతారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం చేపడతారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంతో ముగుస్తుంది.

## హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి 'స్విస్ మాల్' ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం వెంటనే సానుకూలంగా స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ ఆటగాళ్లే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో.. ముఖ్యంగా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో.. పరస్పర సహకారానికి అవకాశాలపై లీడర్లు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్ , లైఫ్ సైన్సెస్‌లో రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది. సహకార అంశాలు పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ బృందం హైదరాబాద్‌కు వస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మోరెట్ తెలిపారు.

## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా..?

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని.. వాటిపై నోటీసులు ఇస్తే బాధ ఎందుకని అన్నారు.సింగరేణి విషయంలో పస లేని ఆరోపణలు చేస్తున్నారని.. సింగరేణి కాంట్రాక్టులు బీఆర్ఎస్ హయాంలో జరిగినవి అని అన్నారు. ఆరోపణలపై ఆధారాలు ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 20 శాతం ఎక్సెస్ టెండర్లు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక అన్ని శాఖలను ప్రక్షాళన చేశామని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని అన్నారు. కేటిఆర్, హరీష్ రావులు బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. ఎన్నికల లబ్ధికోసం నోటీసులు ఇస్తున్నారనేది సమంజసం కాదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత నేరం..అలాంటి నేరం బీఆర్ఎస్ నాయకులు చేసారని.. సినీ నిర్మాత తారలు,స్వంత పార్టీ ఎమ్మెలేల ఫోన్ లు కూడా ట్యాప్ చేసారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిట్ విచారణలో రాజకీయ కక్ష కోణం ఎక్కడా లేదని.. నిజంగా తప్పు చేయకుంటే వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టులు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెండర్లపై చర్చకు రావాలని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిఎం బంధువు సృజన్ రెడ్డిపై ఆరోపణలు చేసి దెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

## తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం. వెనుకబడిన వర్గాలు చదువులు, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం తరఫున చేయాల్సిన కృషి చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మా ణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు రావడం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొ క్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం' అని భట్టి అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులకు పిఆర్ పి ( పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పేమెంట్ ) వెంటనే చెల్లించాలి

**- బీసీ అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమిరిశెట్టి నాగేశ్వరరావు**






**చర్చ, సింగరేణి:** సింగరేణి కాలరీస్ అధికారులకు పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పేమెంట్ ( పి అర్ పి ) ని వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓ బి సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అమిరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి మరియు విద్యుత్ ఉత్పత్తిలో కార్మికులు మరియు అధికారుల పాత్ర చాలా ముఖ్యమైనది. గత గడచిన సంవత్సరాలలో సింగరేణిలో ప్రతి సంవత్సరం లాభాలు పెరుగుతూ వస్తున్నాయి దీనికి ముఖ్య కారణం కార్మికులు మరియు అధికారులు యొక్క శ్రమ ఎంతో ఉన్నది. అధికారులకు ప్రతి సంవత్సరం లాభాలలో మరియు ఉత్పత్తి ఉత్పాదకతను బట్టి పిఆర్పిని అధికారులకు చెల్లించడం జరుగుతుంది, కానీ సింగరేణి కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలలో అనగా 2022-23, 2023-24, 2024-25 సంవత్సరంలకు గాను పి ఆర్ పి చెల్లించడంలో మేనేజ్మెంట్ జాప్యం చేయుచున్నది. పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే అనునది అధికారుల వేతన ఒప్పందంలో ఒక భాగము కానీ అదనపు ఆర్థిక ప్రయోజనం కాదని మరియు కోల్ ఇండియాలో అధికారులకు ఏ ఆర్థిక సంవత్సరం పిఆర్ పి ని అదే సంవత్సరం చెల్లించుచున్నారు. కావున సింగరేణి యాజమాన్యం, అధికారులకు వెంటనే పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ చేయాలనే బిసి అండ్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేయుచున్నది సింగరేణిలో 60 శాతం మంది బీసీ మరియు ఓబీసీ అధికారుల యొక్క కృషి మరియు లాభాలు అర్జించటంలో వారి యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉన్నది కాబట్టి వెంటనే పిఆర్ పి చెల్లించాలని బీసీ ఒటబీసీ అసోసియేషన్ డిమాండ్ చేయడం జరుగుతుంది.
ఈ యొక్క సమావేశంలో ఎన్ రమేష్ సెక్రెటరీ మరియు వెన్నం వెంకటేశ్వరరావు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పాల్గొనడం జరిగినది

# శ్రీ సరస్వతీ శిశు మందిరాలలో అక్షరాభ్యాసమహోత్సవం

- వసంత పంచమి అక్షరాభ్యాస మహోత్సవానికి అధిక సంఖ్యలో శిశు తల్లిదండ్రులు పాల్గొనండి ఖమ్మం విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు
- బాసర జ్ఞానసరస్వతీ మాత ప్రసాదాలు
- శిశు పలకలు పుస్తకాలు అన్నప్రసాదాలు వితరణ





**భద్రాద్రి కొత్తగూడెం:** శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జనవరి 23న వసంత పంచమి పండుగను పురస్కరించుకొని, అక్షరాభ్యాస కార్యక్రమాలు జరుగుతాయని శ్రీసరస్వతీ విద్యాపీఠం ఖమ్మం విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు, శిశు తరగతుల పిల్లల తల్లిదండ్రులకు హితవుపలికారు కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ప్రబంధ కారిణి కమిటి అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు, కార్యవర్గం ఆచార్యుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని వసంత పంచమి విశిష్టతను తల్లిదండ్రులకు తెలిపారు ఖమ్మం విభాగ్ శ్రీ సరస్వతి విద్యాపీఠం సంబంధిత పాఠశాలలు, ఖమ్మం లోని శ్రీ రామకృష్ణ విద్యాలయం, కొత్తగూడెం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ , పాల్వంచ బొల్లారిగూడెంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్, బూర్గంపాడు లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ , ములకలపల్లి లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవాసం, భద్రాచలంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆవాస హై స్కూల్ పాఠశాలలో అక్షరాభ్యాస మహోత్సవం జనవరి 23న ఉదయం 8:30 నుండి జరుగుతుందని, తల్లిదండ్రులందరూ వారి వారి పిల్లలను శిశు మందిరాలలో అక్షరాభ్యాసాలు చేయించుకొని, ఉచిత బాసర జ్ఞాన సరస్వతీ దేవి ప్రసాదము ఉచిత పలకలు పుస్తకాలు పొందగలరని ఆయన తల్లిదండ్రులకు సూచించారు అనంతరం ఆయన కొత్తగూడెం పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు ఆలయంలో వ్యాపారస్తులతో ఆయన మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిరాలు దేశభక్తితో పాటు తల్లిదండ్రులన్న దైవ సన్నిభులు అనే తత్వాన్ని శిశు వాటికనుండే పిల్లలకు అలరిచే జ్ఞాన సంపదను అందించుటకు ఉన్నాయని ఈ సందర్భంగా వారికి సూచించారు దేశభక్తిని పెంపొందించే శ్రీ సరస్వతీ శిశు మందిరాలకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ఆయన వ్యాపారస్తులకుపిలుపునిచ్చారు అనంతరం ఆయన ఫ్రైమ్ నైన్, ఐ న్యూస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ కమిటీల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేషన్ ఎన్నికల ప్రచారజోరు పెంచిన సిపిఐ


**- రామవరం 6డివిషన్ల విస్తృత సమావేశం**
**- రామవరం డివిజన్లలో మరింత పట్టు సాధించాలి : సాబీర్ పాషా**



**చర్చ,కొత్తగూడెం:** త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార జోరును సిపిఐ పెంచింది. ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులను చేసేందుకు జరుగుతున్న డివిజన్ల స్థాయి సమావేశాల్లో భాగంగా రామవరం పరిధిలోని ఆరు డివిజన్ల విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ కార్యాలయం విఠల్ రావు మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో అంతర్భాగంగా ఉన్న రామవరం పట్టణంలో సిపిఐకి తిరుగులేదని, అనాదిగా ఇక్కడి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ప్రజలకు సిపిఐ అందిస్తున్న సేవలే ఇందుకు కారణమన్నారు. కొత్తగూడెం పట్టణ అభివృద్ధి సిపిఐతోనే సాధ్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది తమ పార్టీయేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా రామవరం ప్రాంతంలోని డివిజన్లలో పార్టీకి బలమైన పట్టు ఉందని, రాబోయే ఎన్నికల్లో ఈ ఆరు డివిజన్లలో సిపిఐ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాడాలని సూచించారు. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, నిష్పక్షపాతంగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. రామవరం ప్రాంత ప్రజలకు పోజేషన్ సర్టిఫికెట్లు, మాజీ కార్మికులు, పేదలు నివసిస్తున్న సింగరేణి క్వార్టర్లపై హక్కు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఐక్య మత్యంతో శ్రమించి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, అప్పుడే మున్సిపల్ కార్పొరేషన్?లో సమస్యలన్యుల గొంతు వినిపి స్తుందని సాబీర్ పాషా ఉద్ఘాటించారు. సమావేశంలో జిల్లా కార్య వర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, నాయకులు గోపి కృష్ణ, రంగా రావు,
గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, మండల రాజు, సుధాకర్, ఖయూమ్, సత్యనా రాయణ చారి, జలీల్, షాహీన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ కిషోర్ నాయక్





**చర్చ, బూర్గంపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం, సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా సర్పంచ్ కిషోర్ నాయక్ అడుగులు వేస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు వార్డు నెంబర్లు చెప్పినటువంటి సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పర్యటిస్తున్నారు. బుధవారం 17వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, ఉపసర్పంచ్ కన్నిదారి రమేష్, 17వ వార్డులో పర్యటించారు. 17వ వార్డు మసీద్ రోడ్డు పుట్టపర్తి సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీ ప్రమాదకరంగా ఉండడంతో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా అదే ప్రాంతంలో ఉన్నటువంటి ఒక వీధికి వెంటనే సిమెంట్ రోడ్డు వేయాలని ఆదేశించారు. ఉదయం తెల్లవారిన వెంటనే వీధి దీపాలు ఎక్కడ వెలుగుతూ కనిపించకూడదని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వీధుల్లో ఉన్న కరెంటు స్తంభాలకు విపరీతంగా కేబుల్ కలెక్షన్లు పెట్టి ఉన్న దృశ్యాలను చూసి విద్యుత్ అధికారులు పై అసంతృప్తి కనపరిచారు. తక్షణమే మేజర్ గ్రామపంచాయతీ సారపాకలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్నటువంటి కేబుల్ కలెక్షన్ వైర్లు తొలగించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న గాలిపటాలు కూడా తీయలేని పరిస్థితిలో విద్యుత్ అధికారుల వైఖరి కనపడుతుందని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క విద్యుత్ స్తంభానికి 30 కలెక్షన్లు పెట్టి ఉండడం సరైన పద్ధతి కాదని దానివలన షార్ట్ సర్క్యూట్ జరుగుతుందని, నిరుపేదలుగా ఉన్న ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు షార్ట్ సర్క్యూట్ కి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తక్షణమే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## ప్రగతి జూనియర్ కలశాలలో అరైవ్ అలైవ్ రోడ్ భద్రత పై అవగాహన కల్పించిన వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ కే శ్రీనివాసరావు




**చర్చ బెల్లంపల్లి:** బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో ప్రగతి జూనియర్ కళాశాలలో అరైవ్ అలైవ్కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ కె. శ్రీనివాస రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు వ్యక్తులకే కాదు కుటుంబాలకు, సమాజానికి కూడా తీవ్ర నష్టమని అన్నారు. యువతే భవిష్యత్తు కావడంతో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.
హెల్మెట్, సీట్?బెల్ట్ ధరించడం, మద్యం తాగి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ వాడకూడదని, స్పీడ్ లిమిట్ పాటించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఏఎస మహేంద్ర పాలన్, కానిస్టేబుల్ శ్రవణ్, గణేష్ పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని విద్యార్థులు తెలిపారు


# మున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఐ పోటీకి సిద్ధం యర్రా బాబు



**చర్చ:వైరా :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో బలమున్న వార్డులలో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి యార్రబాబు అన్నారు బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మాచర్ల నాగభూషణం అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ కార్యవర్గ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో కలిసివచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలలో పోటీ చేసి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు బలమున్న వార్డులలో ఎన్నికల పొత్తులు కుదరని పక్షంలో ఒంటరిగానైనా పోటీ చేయటానికి సిద్ధంగా ఉండాలని సమావేశంలో పాల్గొన్న పలువురు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు ఇప్పటినుండి ఆయా వార్డులలో వార్డు సమావేశాలు నిర్వహించుకొని స్థానిక రిజర్వేషన్ల ప్రకారం పోటీకి అభ్యర్థులను నిర్ణయించుకొని ఎన్నికలకు సమాయత్తం కావాలని నిర్ణయించారు ఈ సమావేశంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు పాల్గొని మాట్లాడుతూ వైరా పట్టణంలో మున్సిపాలిటీ కార్మికులు ఆటో కార్మికులు ఇతర పేద వర్గాల కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వాళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో
అందుబాటులో ఉంటుందని తెలిపారు మున్సిపాలిటీలో సిపిఐ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో వైరా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు సహాయ కార్య దర్శి మూటకొండ దుద్దుపూడి వార్డు కార్యదర్శి అమర్లపూడి అనిల్ ఏఐటియుసి కార్యదర్శి గార పాటి అశోక్ రైతు సంఘం కార్యదర్శి కొండ రామకృష్ణపల్లిపాడు వార్డు కార్యదర్శి పరిటాల వీర య్య అమర్లపూడి అఖిల్ గుజర్లపూడి రామయ్య తంబళ్ల భాస్కర్ తెల్లబోయిన వెంకటేశ్వర్లు ఎస్కే షరీఫ్ గురుమూర్తి మోరు శ్రీనివాసరావు రాయి రవి చింతపల్లి గోపాలరావుతదితరులు పాల్గొన్నారు

## కార్పొరేషన్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరణ

**- అధిష్టానం నిర్ణయమే ఫైనల్**
**- సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపిద్దాం**
**- టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు**





**చర్చ, కొత్తగూడెం:** కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి పోటీ చేయు పార్టీ ఆశావాహుల నుండి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు .

## టాలెంట్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు...



**చర్చ, సత్తుపల్లి:** స్వామి వివేకానంద జీవిత చరిత్ర, శారదా మాత జీవిత చరిత్ర, శ్రీ రామ కృష్ణ పరవంశ జీవితాలకు సంబంధించిన మూర్తి త్రయం అనే పుస్తకం మీద నిర్వహించిన ప్రతిభ పాఠవ పరీక్షలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు 32 మంది బహుమతులు అందు కోవడం జరిగింది. ఇందులో ఆరుగురు విద్యార్థులు కావ్య, మౌనిష, లాస్య శ్రీ, ఆస్పియా, సానియా, అరీఫా లు డివిజన్ లెవల్ కి ఎంపికయ్యారు. విజయం సాధించిన విద్యార్థిని విద్యా ర్థుల ను టాలెంట్ స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## రోడ్డు భద్రత పట్ల అవగాహన పోటీలు విద్యార్థులకు బహు మతులు



**చర్చ, సత్తుపల్లి:** రోడ్డు భద్రత పట్ల అందరికీ అవగాహన అవసరమని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ( జనవరి 1 నుంచి 31 వరకు) సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ ఆధ్వర్యంలో విశ్వశాంతి విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో విజేతలకు అతిథులుగా బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన విశ్వశాంతి విద్యార్థులలో కౌషర్, నాగ వర్షిని, రితికఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్, లైసెన్స్ లేకుండ , సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని, వాహనం నడిపేటప్పుడు అతివేగం, అజాగ్రత్త తగదని సూచించారు.

## మేడారం సేవలు ఇక నుండి వాట్సాప్ లో అందుబాటులో ఉండనునున్నాయి



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** మేడారం జాతరకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తొలిసారి వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. భక్తులు 76589 12300 నెంబర్‌కు అని మెసేజ్ పంపడం ద్వారా జాతర వివరాలను తెలుసుకోవడంతో పాటు పలు రకాల సేవలను పొందవచ్చు. అంటే జాతర రూట్ మ్యాప్, ట్రాఫిక్ అప్‌డేట్స్, పార్కింగ్, వైద్య కేంద్రాలు, స్నానఘట్టాలు సహా ఇతర వివరాలు నేరుగా వాట్సాప్‌లోనే లభిస్తాయి.

## కాంగ్రెస్ పార్టీని గెలుపించే భాధ్యత మీరు తీసుకోండి, అభివృద్ధి చెసే భాధ్యత నేను తీసుకుంటా

**– కోరం కనకయ్య**



**చర్చ, ఇల్లందు:** ఇల్లందు మున్సిపాలిటి పరిధిలోని 6వ వార్డులో గడప గడప తిరుగుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలుపించవల్సిందిగా ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య కోరారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి. అభివృద్ధి బాధ్యత నేను చూసుకుంటా అనే నినాదం తో ప్రచారం కొనసాగించారు.

## ఇల్లందు మార్కెట్ లో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**చర్చ, ఇల్లందు:** ఇల్లందు మార్కెట్ లో 49లక్షల రూపాయల నిధులతో నూతననంగా మంజూరైన మార్కెట్ మిటింగ్ హాల్, చైర్మెన్ ఛాంబర్ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై శంకుస్థాపన చేసారు.
ఈ కార్యక్రమం లో వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మార్కెట్ కమిటి 3 గ్రేడ్ సెక్రెటరి నరేష్ కుమార్,సూర్వైజర్ శ్రీనివాస్, డైరెక్టర్లు మాళోత్ బావు సింగ్, భూక్య శివలాల్, బొల్లి రాజు, జిగట వెంకన్న, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, కాకటి బార్గవ్, ఎండీ జాఫర్, రామచంద్రు, సర్పంచ్ బానోత్ శారద, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ,టౌన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, చిల్లా విజయ భారతి శ్రీనివాస్, ప్రసన్న కుమార్ యాదవ్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

## మనుషులు పోయారు

**– దాచిఉంచిన ఆయుధాలు మిగిలాయి**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** మావోయిస్టులు అడవి ప్రాంతంలో అక్కడక్కడా ఆయుధాలు పేలుడు సామగ్రి నేలమాళిగలలో (డంప్).. చిన్న చిన్న గుంతలు తీసి తుపాకులు దాచి ఉంచారు.డంప్ గుంతల వివరాల సమాచారం ముఖ్య నాయకులకు మాత్రమే తెలిసి ఉండేది. ఇపుడు మావోయిస్టులు అవసాన దశలో ఉన్నారు. నాయకులు దాదాపుగా పోయారు. ఉన్న కొద్ది మంది లొంగిపోతున్నారు.లొంగిపోయిన మావోలు ఇస్తున్న సమాచారంతో ఆయుధాల గుట్టు తెలిసిపోతోంది. వారిస్తున్న సమాచారంతో అడవిలో దాచి ఉంచిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకుం టున్నారు. శోభా పోలీస్ స్టేషన్ పరిధిలోని రక్షాపాత్ర గ్రామ అటవీ ప్రాంతంలో నక్సలైట్లు గుంతలో దాచి ఉంచిన ఒక ఏకే 47 మరియు 12 బోర్ ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గరియాబంద్ జిల్లా పోలీస్ దళానికి చెందిన జు-30 బృందం అడవిలో ఆయుధాల డంప్ ల గురించి వెతుకుతున్నారు. ఈ క్రమంలో డీజీఎన్ డివిజన్ కు చెందిన ఆయుధాలు గుంతలో లభించాయని జిల్లా పోలీసులు తెలిపారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

- భద్రతా నియమాల పాటిస్తూ డ్రైవర్లు డ్రైవింగ్ చేయాలి...
- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి....






**చర్చ, సత్తుపల్లి:** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత,రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ చేయాలని సత్తుపల్లి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సత్తుపల్లి డిపో గ్యారేజీలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ భద్రతా నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేసినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చునని ఆయన అన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. డిపో మేనేజర్ గురిజాల. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు అని అన్నారు. ప్రమాదాల నివారణలో డ్రైవర్ పాత్ర చాలా విలువైనది అని ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చ




సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ డ్రైవింగ్ చేయాలని ఆయన డ్రైవర్లకు సూచించారు. సూచిక్షితులైన డ్రైవర్లు ఆర్టీసీలో ఉండటం వలన ప్రమాదాలు తక్కువగా జరుగుతున్నాయని ఆయనే సందర్భంగా డ్రైవర్లను కొనియాడారు. ప్రభుత్వ వైద్యాధికారిని కారం పూజ మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతో డ్రైవింగ్ చేయడంతో పాటు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సందర్భంగా డ్రైవర్లకు సూచించారు. జాతీయ రోడ్డుభద్రత మాత్సవాలలో భాగంగా సత్తుపల్లి డిపోలో ఉత్తమ ప్రమాద రహిత సర్వీసు కలిగిన డ్రైవర్లు అయిన ఘాదీ. గఫార్, ఎఖ చారి, జి శంకర్ లను ప్రశంసా పత్రాలతో పాటు, నగదు బహుమతి ఇచ్చి దుశ్యాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మెకానిక్ లు అయిన సిహెచ్ కే చారి, ఏ మహేంద్ర లను కూడా ఈ సందర్భంగా దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలివేరి.సాహితీ, అసిస్టెంట్ మోటార్ వెహి కల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారిని కారెం.పూజ , డిపో ఉద్యోగులు , ఏడీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ వెంటనే నైస్ టెండర్ రద్దు చేయాలి...

- జిల్లా కలెక్టర్ ఖాతాలో సింగరేణి డి ఎం ఎఫ్ నిధులు జమ చేయాలి...
- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్....
- రాజకీయాలకు అతీతంగా సింగరేణి సంస్థ అభివృద్ధి పనులు చేపట్టాలి...
- షైలో బంకర్, పొల్యూషన్ కు నివారణ చర్యలు చేపట్టాలి...







**చర్చ, సత్తుపల్లి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైస్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని బీఆరస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు, బుదవారం రాష్ట్ర టిఆరస్ పార్టీ పిలుపుమేరకు సత్తుపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సింగరేణి జనరల్ మేనేజర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, ధర్నా సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండేళ్ల నుంచి సింగరేణి మైన్ విసిటింగ్, ఎక్సెస్ టెండర్ పాల్పడుతుందని దీని ద్వారా సింగరేణి సంస్థ ఉద్యోగులు, భవిష్యత్తు మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని గత పదేళ్ల బిఆరస్ పాలనలో లెస్ టెండర్లు నిర్వహించారని, గత ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా సింగరేణి లాభాల వాటాలో సంస్థ ఉద్యోగులకు బోనస్ ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన నైనీటెండర్లు వెంటనే రద్దుచేసి టెండర్ల కేటాయించడంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులో నమోదు కోరారు,అనంతరం సత్తుపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సింగరేణి సంస్థ డిఎంఎఫ్ నిధులు జిల్లా కలెక్టర్ ఖాతా లోని జమ కావటం లేదని, డి ఎం ఎఫ్ టి నిధులు సింగరేణి సంస్థ జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు, సింగరేణి ప్రభావిత ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి ఇళ్ల నిర్మాణం ప్రక్రియ రాజకీయాలకు అతీతంగా పనులు చేపట్టాలని. కిష్టారం షైలో బంకర్, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలని, సత్తుపల్లి మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ కి, కిష్టారం గ్రామపంచాయతీ బరల్ గ్రౌండ్ కు కేటాయించిన భూమిని వెంటనే సరిహద్దులు నిర్ధారించి మున్సిపాలిటీ కి, కిష్టారం గ్రామపంచాయతీ కి అప్పగించాలని, సింగరేణి సంస్థ గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు అభివృద్ధి పనులకు బిల్లులు వెంటనే చెల్లించాలిని, సింగరేణి ప్రభావిత ప్రాంతంలో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తులు నిర్వహించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు, సత్తుపల్లి శివారు ప్రాంతంలో బొగ్గు రవాణా సమయంలో ఏర్పడుతున్న పొల్యూషన్ నివారణకు తగు చర్యలతో పాటు రోడ్డు వెంట వాటరింగ్ చేపట్టాలని, లైటింగ్ వ్యవస్థను మెరుగుపరచాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు చాంద్ బాషా, అద్దంకి అనిల్, గుండ్ల రఘు,నడ్డి ఆనందరావు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు బీఆరస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సండ్ర అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బాల కార్మికుల నిర్మూలనకు ఆపరేషన్ స్మైల్‌ను సమష్టిగా విజయవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** బాల కార్మికుల నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్?తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించి, విద్యను అందించే బాధ్యతను సంబంధిత శాఖలు సమన్వయంతో నిర్వర్తించాలని తెలిపారు.
కుటుంబాలకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చడంతో పాటు, అవసరమైతే సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించాలని ఆదేశించారు. బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు.పాఠశాలల్లో విద్యార్థులకు ఆపరేషన్ స్మైల్ టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు ఖాళీగా ఉన్న నేపథ్యంలో, ఆశ్రమాలలో ఉన్న పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారికి నాణ్యమైన విద్యతో పాటు సాధారణ జీవితాన్ని గడిపే అవకాశం కల్పించవచ్చని తెలిపారు.ఆపరేషన్ స్మైల్?ను విజయవంతంగా నిర్వహించేందుకు రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, రెస్క్యూ కార్యకలాపాలకు అవసరమైన వాహనాలు తదితర సౌకర్యాలపై నివేదికలు అందించాలని తెలిపారు. అందిన నివేదికల ఆధారంగా అవసరమైన వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లావ్యాప్తంగా ఈ ఈ సంవత్సరం జనవరి 1 నుంచి ఇప్పటివరకు 25 మంది పిల్లలను ఆపరేషన్ స్మైల్ ద్వారా రెస్క్యూ చేయడం జరిగింది అని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, సిపిఓ సంజీవరావు,జిల్లా కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, సి డబ్ల్యూ సి మెంబర్లు, సాదిక్ పాషా, సుమిత్ర దేవి, అంబేద్కర్, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు సూచనలను ఇచ్చారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని చాటేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఫైర్ ఇంజెన్ అందుబాటులో ఉండాలని ఫైర్ శాఖ అధికారిని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రోటోకాల్ ను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు.
ఈ సమావేశం లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ, రహదారుల భద్రతపై పటిష్ట చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు నివారణ, మాదకద్రవ్యాల వాడకం నియంత్రణకు శాఖల వారిగా చేపట్టవలసిన కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. గంజాయి సాగు అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని, రోజువారి తనిఖీ వివరాలను తప్పనిసరిగా నివేదించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదకద్రవ్యాలను వినియోగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. అయినప్పటికీ మాదకద్రవ్యాల వినియోగం కొనసాగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
గ్రామీణ ప్రాంతాల్లో సారా తయారీపై నిఘా మరింత పెంచాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు పోలీస్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తూ, మాదకద్రవ్యాల వినియోగం రక్తదానంపై కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రక్త నిల్వలు తక్కువగా ఉన్న సందర్భాల్లో ముందుగానే సమాచారం అందించడం ద్వారా విస్తృత స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భద్రాచలం బ్రిడ్జి ప్రాంతం నుండి అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందుకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. యువత నిరుద్యోగం కారణంగా అడ్డదారులు తొక్కకుండా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జిల్లాలో నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో రహదారుల భద్రతపై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్ వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసే సమయంలో కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రహదారుల భద్రత అవగాహన కోసం ప్రధాన కూడళ్లలో వాలంటీర్లను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన మైకులు, హెల్మెట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన కూడళ్లలో హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై మైకుల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో ట్రాఫిక్ నిబంధనలపై చార్ట్?లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, ప్రతి పాఠశాలలో రోడ్ సేఫ్టీ కెప్టెన్ను నియమించాలని, ప్రతి వారం ప్రతి ప్రభుత్వ హైస్కూల్?లో రహదారుల భద్రతపై ప్రసంగాలు నిర్వహించేలా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలకు అధికంగా లోనయ్యే టాప్--20 ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కాన్వెక్స్ మిర్రర్లు, హెచ్చరిక సూచిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు అమలులో ఉన్న పరిస్థితిని సమీక్షించారు. ఎన్?హెచ్--30 పరిధిలోని రామవరం సమీపంలోని బ్లైండ్ కర్వ్, భద్రాచలం ఆలయ రోడ్డులో పాదచారుల భద్రత, కుకునూరు రోడ్డులో రహదారి పరిస్థితులు మరియు అక్కడ అమలవుతున్న భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అదనపు హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగులు, వెలుతురు సదుపాయాలు, అవసరమైన చోట వేగ నియంత్రణ చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్ కనెక్టివిటీ కోసం రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఎటువంటి వాహనాలు నిలపకుండా కఠిన చర్యలు చేపట్టాలని, ఓవర్ లోడ్?తో వెళ్తున్న వాహనాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించేందుకు అత్యాధునిక పరికరాలు సమకూర్చి అవసరమైన నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదాల సమయంలో బాధితులను రక్షించేందుకు ప్రజలు ముందుకు వచ్చేలా గుడ్ సమరిటన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని, ప్రమాద బాధితులకు తక్షణ సహాయం చేసి ప్రాణాలు కాపాడిన గుడ్ సమరిటన్?లకు రూ.25,000 ప్రోత్సాహక బహుమతి అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గుడ్ సమరిటన్ పోస్టర్?ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం లో జిల్లా రవాణా శాఖ అధికారి భూషిత్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెంట్ జానయ్య, ఆర్ అండ్ బి డి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు, పంచాయతీరాజ్ శ్రీనివాస్,ఇంటర్మిడియట్ అధికారి వెంకటేశ్వర్లు, పోలీస్ శాఖ అధికారులు, వైద్య శాఖాధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం సిపిఎం



- మున్సిపల్ ఎన్నికలలో సీపీఎం అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి...
- సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డిపిలుపు....

చర్చ, సత్తుపల్లి:స్థానిక సిపిఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది,
ఈ సమావేశం సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూసమస్యల పైన ప్రజల పక్షాన నికరంగా పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించాలని అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి కల్లూరు లో పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు జనగామ పట్టణ అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలనిపట్టణంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాలని అలాగే పట్టణ సుందరీ కరణ జరగాలని సత్తుపల్లి ఏర్పడినప్పటి నుండి స్థాయి అభివృద్ధి పెద్దగా జరగలేదని పట్టణం అభివృద్ధి అయితేనే సత్తుపల్లి అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటదని అందుకోసం ప్రజా సమస్యల పైన పట్టణ సమస్యల పైన ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్న సిపిఎం పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను గెలిపిస్తే సత్తుపల్లి కల్లూరు పట్టణం మరింత ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు కులం మున్సిపల్ కౌన్సిల్ పంపితే అభివృద్ధి చెందుతుందని కౌన్సిలర్లు అనేక సందర్భాల్లో మున్సిపల్ వేదికగా ప్రజా సమస్యల్ని గొంతెత్తి వాటి పరిష్కారం కోసం కృషి చేసిన చరిత్ర సిపిఎం కు ఉన్నదని వివరించారు సిపిఎం మాట్లాడుతూ నీతి నిజాయితీగా విలువలకు కట్టుబడి పని చేసే సిపిఎం పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులను ప్రజలు ఆదరించి పట్టణంలో అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారుఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠలరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావు, అయినాల రామలింగేశ్వర రావు, తన్నీరు కృష్ణార్జున రావు, మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, సిపిఎం మండల కార్యదర్శి పెనుబల్లి గాయం తిరుపతిరావు కల్లూరు మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు, వేంసూర్ మండల కార్యదర్శి అరవపల్లి జగన్మోహన్రావు, డివిజన్ కమిటీ సభ్యులు, నల్లబోతు మోహన్ రావు, పాకలపాటి ఝాన్సీ, శీలం కరణ,మిట్టపల్లి నాగమణి, దోమ తొట్టి పుల్లయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి





చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి. రుద్రాక్ష పల్లి,కాకర్లపల్లి,బుగ్గపాడు, రేగళ్లపాడు గ్రామాల పాఠశాల క్రీడాకారులు అందరికీ కలిపి రుద్రాక్ష పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలు నిర్వహణ కార్యక్రమం ప్రారంభించారు. కబడ్డీ పోటీలు ప్రారంభించి, టాస్ వేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, గ్రామ యువతకు చక్కని సందేశం ఇచ్చారు. పల్లెల నుంచి ప్రపంచ విజేతలుగా నిలవడానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇటువంటి మంచి క్రీడా కార్యక్రమాలు ప్రవేశపెడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్




చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా సత్తుపల్లి టౌన్ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి బుధవారం రోజు సత్తుపల్లి బస్ స్టాండ్ ఆవరణలో ఆటో యూనియన్‌కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇప్పటి నుంచి ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణంలోని
ఆటో డ్రైవర్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# రోడ్డు భద్రత మన భాధ్యత కావాలి

- సత్తుపల్లి ఎంవీఐ శ్రీనివాసరావు




చర్చ, సత్తుపల్లి:వాహనం నడిపేటప్పుడు "మన వారు ఇంటివద్ద మనకోసం ఎదురు చూస్తున్నారు". అనే విషయం గుర్తెరగాలి. వాహనం నడిపేటప్పుడు మన జాగ్రత్త తో పాటు ఎదుటివారి అజాగ్రతను అంచనావేయాలి. రోడ్డు భద్రత మన అందరి బాధ్యత కావాలని
సత్తుపల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే. ఎన్. శ్రీనివాసరావు అన్నారు.
రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ( జనవరి 1 నుంచి 31 వరకు) సందర్భంగా సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎంవీఐ మాట్లాడుతూ....
హెల్మెట్, లైసెన్స్ లేకుండా , సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనం నడపకూడదని,వాహనం నడిపేటప్పుడు అతివేగం, అజాగ్రత్త తగదని సూచించారు.

## ప్రతిభా పురస్కారం అందుకున్న కవి సయ్యద్ అబ్దుల్ నజీర్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతానికి చెందిన అభ్యుదయ కవి సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ సాహిత్య ప్రతిభా పురస్కారం లభించింది. సాహిత్య రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలు, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే రచనలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో నజీర్‌కు శ్రీశ్రీ కళావేదిక ప్రతినిధుల చేతులమీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా కవులు, సాహితీవేత్తలు, కళాకారులు, స్థానిక ప్రముఖులు ఆయనను అభినందించారు. ఇప్పటికే నజీర్ పలు ప్రతిష్ఠాత్మక సాహిత్య పురస్కారాలను అందుకుని గుర్తింపు పొందారు.

# అక్రమ కేసులు బనాయించిన డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేశా

- మరోసారి అవకాశం కల్పిస్తే డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తా...
- స్వతంత్ర అభ్యర్థి నగునూరి రాజు సుమలత ఇంటింటి ప్రచారం...



**చర్చ,గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న నగునూరి రాజు సుమలత ప్రచారంలో వేగం పెంచారు.డివిజన్ లో గతంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. గతంలో కార్పొరేటర్‌గా ప్రజలకు చేసిన సేవలను వివరించారు. డివిజన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమ ప్రదాన లక్ష్యమని తెలిపారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు ప్రాధాన్యతగా ఉంటాయని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. మరోసారి తమకు అవకాశం ఇస్తే డివిజన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# విద్యార్థులే, రోడ్డు భద్రతకు భవిష్యత్ దూతలు

- మైనర్లు బండి నడపడం నేరం... తల్లిదండ్రులు శిక్షార్హులే..
- ఒక్క ప్రమాదం ఎన్నో కుటుంబాలకు తీరని శోకం..
- చిన్నారులు రోడ్లను ఆట స్థలంగా మారిస్తే ప్రమాదం..
- భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య
- టిజిఎంఆరస్ జెసి భద్రాచలం బాయ్స్ – 1లో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన



**చర్చ, భద్రాచలం:** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా టీజీఎంఆర్ఎస్ అండ్ జెసి భద్రాచలం బాయ్స్ –1లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, సీట్?బెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడమేనని స్పష్టం చేశారు. పిల్లలు రోడ్లపై నడిచేటప్పుడు,సైకిళ్ళు తొక్కేటప్పుడు తగిన జాగ్ర త్తలు పాటించాలని, ఆట స్థలంగా మార్చి రోడ్లపై ఇష్టమొచ్చినట్టు ఆడుకోవడం చేయరాదని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితికి దారి తీస్తుందని హెచ్చరించారు.

# మా తాండకు బస్సు సౌకర్యం కల్పించండి



**చర్చ:- అక్కన్నపేట:** మైసమ్మ వాగు తండాకు బస్సు సౌకర్యం కల్పించండి.డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ కృష్ణ నాయక్హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో అక్కన్నపేట మండలం మైసమ్మ వాగు తండాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్నకు మైసమ్మ వాగు తండా సర్పంచ్ కృష్ణ నాయక్ వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్కన్నపేట మండలంలో అనేక మారుమూల గిరిజన తండాలు ఉన్నాయని కానీ బస్సు సౌకర్యం లేక ఎంతోమంది గిరిజనులు ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారని సొంత పనుల నిమిత్తం హుస్నాబాద్ జనగాం లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాల్లో వెళ్లి తమ పనులను చూసుకోవాల్సి వస్తుందని అన్నారు. మారుమూల తండాలకు గిరిజనులకు బస్సు సౌకర్యం కల్పిస్తే గిరిజన ప్రజలు స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ గిరిజనులు రుణపడి ఉంటారని ఆయన అన్నారు రవాణా మంత్రి ప్రత్యేక చొరవ చూపి తండాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలని కృష్ణా నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా జె. సంపత్

- టి. రమేష్‌కు ములుగు మున్సిపాలిటీకి బదిలీ



**చర్చ బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ టి. రమేష్కు ములుగు గ్రేడ్మున్సిపాలిటీ కమిషనర్‌గా బదిలీ అయినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదే విధంగా, ప్రస్తుతం ములుగు మున్సిపాలిటీలో కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న జె. సంపత్కు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయినట్లు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) ఉత్తర్వులు జారీ చేసింది.ఈ బదిలీలతో బెల్లంపల్లి మున్సిపాలిటీలో పరిపాలనా వ్యవస్థలో మార్పులు చోటు చేసుకున్నాయి. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న జె. సంపత్ పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తారని అధికారులు తెలిపారు.

# మేడారం జాతరకు ఏర్పాట్లు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో



**చర్చ:= హుస్నాబాద్:** హుస్నాబాద్ బస్టాండ్ ఆవరణలో మేడారం జాతర ప్రయాణికులకు ఏర్పాట్లు హుస్నాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకన్నహుస్నాబాద్ బస్టాండ్ లో మేడారం జాతర స్పెషల్ ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేసిన డిపో మేనేజర్ వెంకన్న . సందర్భంగా డిపో మేనేజర్ వెంకన్న మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి,టికెట్ల కోసం క్యూ లైన్ ఏర్పాటు, కూర్చోవడానికి టెంటు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ లకావత్ హరి, మెకానికల్ సూపర్వైజర్ స్వామి, ఆర్టీసీ సిబ్బంది సురేష్, విజయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లోని ఫారెస్ట్ డిఎఫ కార్యాలయం ముందు ధర్నా

**– ధర్నా నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ**






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ డిఎఫ? కార్యాలయం ముందు బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కామ్రేడ్ అశోక్ వర్గం ధర్నా నిర్వహించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఊక్లా అఖిలభారత రైతుకుల సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఈ ధర్నా లో మాట్లాడుతూ, కట్టకు ఆ 6రూపాయలు చెల్లించాలని పెండింగ్లో ఉన్న బోనసును తునికాకు సేకరణకు ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావలసిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు అవినీతి అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్ ను పూర్తి చేయడంతో పాటు కూలీలకు ప్రభుత్వానికి కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయాలకు అవకాశం ఉన్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను తొరతాగరికిన పూర్తి చేయాలన్నారు. వెంటనే కాంట్రాక్టర్లకు సమచుతమైన రేట్లకు టెండర్లను కేటాయించాలన్నారు. సకాలంలో ప్రూవినింగ్ పనులు చేపట్టాలి. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. కాళ్లు చేతులు విరిగి గాయాలైన అంగవైకల్లకు పది లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తునికి ఆకు సేకరణ కార్మికులకు 25 లక్షలు చెల్లించాలని కోరినారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసీ గిరిజనులు పేద ప్రజలు తునికి ఆకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండు ఆదాయం తునికాకు సేకరణ తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు ఉన్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలి రేట్లు ఉల్టా పల్టా రేట్లు కళ్ళేదారులు, గిర్దావర్ల జీతాలు, లోడింగ్, అన్లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలి. అమలు చేయించాలని అఖిలభారత రైతు కూలి సంఘం ఏ ఐ కె ఎమ్ ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు కోరం కాంతమ్మ, దగ్గుల నందిని మరియు పి వై ఎల్ జిల్లా కార్యదర్శి గోగ్గల పాపారావు, రైతు కూలి సంఘం నాయకులు కోరం వీరభద్రం పడిగా వెంకటేశ్వర్లు, ఈసం శ్రీను, గోగుల రాణి మంగమ్మ, అల్లం లక్ష్మి, మోకల లీల తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు . బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇంగ్లీష్ ఫైనల్ ప్రాక్టికల్ పరీక్షలు జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు జనవరి 21, 2026న (9,278 మంది), సెకండ్ ఇయర్ విద్యార్థులకు జనవరి 22, 2026న (9,413 మంది) నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షలు జనవరి 23, 2026న, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జనవరి 24, 2026న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా, ఇంటర్మీడియట్ జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి ఫిబ్రవరి 20, 2026 వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 37 థియరీ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఫస్ట్ ఇయర్‌కు 9,278 మంది, సెకండ్ ఇయర్‌కు 9,407 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 550 మంది ఇన్విజిలేటర్లు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 14 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్?లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు నియమించనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రతకు పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన చర్యలు చెపట్టాలి అని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్, శుభ్రత, వైద్య సదుపాయాలు తదితర అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ముందుగానే సిద్ధం చేసుకుని, నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.అదేవిధంగా, పరీక్షలు నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా విద్యాశాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ తదితర అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరావు, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అరవింద్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్వో ప్రసాద్, పోలీస్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ ల రద్దుకై సమ్మె ను విజయవంతం చేయండి

**–సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నేతల పిలుపు**




**చర్చ,గోదావరిఖని:** ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో నిరసన సభ నిర్వహించారు. జి ఎల్ బి.కె.ఎస్ (ఐ ఎఫ్ టీ యు) రామగుండం రీజియన్ అధ్యక్షులు బి అశోక్ అధ్యక్షత జరిగిన ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టీ ఎస్ యు ఎస్. రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, హెచ్ ఎం ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ఎస్ జీ ఎల్ బి కె ఎస్. రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు, టీ ఎన్ టీ యు సి.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు కె విశ్వనాథ్ లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ ల ను ఏప్రిల్ నుండి అమలు చేయనున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మికుల, రైతులు భాగస్వాములు కావాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు.
ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పేడదోవన పెట్టారన్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేఖత వచ్చినప్పటికీ, తమ విధానాలు అమలు చేయడం బిజెపి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంఘటిత, అసంఘీత కార్మికులు ఏకమై ఉద్యమాలు నిర్మించాలన్నారు. లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతు ఒదన్నారు. ఫిబ్రవరి 12 సమ్మెకు రాష్ట్రంలో ప్రధాన సంఘటిత రంగాలైన రవాణ రంగాలైన రైల్వే, బస్సు, ఆటో లను నిలుపుదల చేయలన్నారు. బ్యాంకు, ఇన్సూరెన్స్, అన్ని రంగాల కార్మికులు ముందుండి ఈ సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు నీరటి రాజన్న,ఈ నరేష్,సమ్ము రాజయ్య,మాతంగి రాయమల్లు, ఈదునూరి రామకృష్ణ, జైపాల్ సింగ్, జనార్ధన్, రత్న కుమార్, రాజనర్స్,ఐ రాజేశం, ఎం దుర్గయ్య,బేగ్, డి బుచ్చమ్మ, ప్రసాద్, శేఖర్, కిరణ్, క్రాంతి, రామ్ చందర్, విష్ణు, శ్రీకాంత్ వీరేందర్, రెడ్డి, భువనచంద్ర, నాగరాజు, రామస్వామి, కాంతయ్య, ఎం కొమరయ్య పులిపాక రమేష్, ఎడ్ల రవికుమార్, సదానందం మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ





**– బీఆరస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**

**చర్చ, జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం గ్రామంలోని సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను బుధవారం రోజున రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆరస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, బీఆరస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణతో కలసి వైరా నియోజకవర్గ బీఆరస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు దర్శించుకున్నారు.బీఆరస్ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ, తెలంగాణలో వర్షాలు పుష్కలంగా పడి పంటలు బాగా పండి రైతులందరూ సుఖసంతోషాలు తో ఉండాలని, రాష్ట్ర ప్రజలు మరియు వైరా నియోజకవర్గ ప్రజలందరినీ అమ్మవారు సల్లగా చూడాలని బీఆరస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర?స్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్, యదలపల్లి వీరభద్రం, బీఆరస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, బీఆరస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, రెడ్డిబోయిన రాము, పురస్తపురవు రామకృష్ణ పోతురాజు రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి ప్రకాష్, కట్టం మహాన్ రావు, ఇల్లంగి తిరు పతి ఎదిమళ్ళ రాంబాబు మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు

# జనవరి 24న కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు జరిగే నిరసన దీక్ష

- ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి
- కార్మిక వర్గానికి

సింగరేణి కార్మిక సంఘాల జెఏసి ఐక్యవేదిక పిలుపు



చర్చ, కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం ఐఎఫ్ టీయు కార్యాలయం లో బుధవారం "సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం" తెలంగాణ గోదావరి లోయ బొగ్గ గని కార్మిక సంఘం రీజియన్ అధ్యక్షుడు మోతుకూరి మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగింది.ఈ ఐక్యవేదిక సమావేశంలో హెచ్ ఎం ఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి ఆంజనేయులు,తెలంగాణ గోదావరి లోయ బొగ్గ గని కార్మిక సంఘం రీజియన్ కార్యదర్శి నెమళ్ళ సంజీవ్, గోదావరి లోయ బొగ్గ గని కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, టీజేఎస్ కెఎస్ రాష్ట్ర కన్వీనర్ మల్లెల రామనాథం, కో కన్వీనర్ వరదబోయిన బాబు, టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మడెపల్లి కోటయ్య లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను 2026 ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించింది. సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక.ఈ ప్రకటనను తక్షణమే ఉపసం హరించుకోవాలని మరియు ఈ 4 పెట్టుబడిదారీ అనుకూల కోడ్లను రద్దు చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తోంది.ఈ కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్?లు 8 గంటల పనిదినాన్ని పెంచుతాయి. కార్మిక ఇన్?స్పెక్టర్లను యజమానులకు 'సహాయకులుగా' మారుస్తాయి, సంఘటితమయ్యే హక్కు, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత హక్కు మరియు కార్మిక వర్గం కష్టపడి సాధించుకున్న ఇతర హక్కులపై దాడి చేస్తాయి.పది కేంద్ర కార్మిక సంఘాలు 4 కోడ్ల రద్దును మరియు ఇతర దీర్ఘకాల డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయి. ఫిబ్రవరి 12న జరిగే ఒక రోజు సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయడానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని కార్మికులందరూ పూర్తి స్థాయిలో కృషి చేయాలని పిలుపునిస్తోంది. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల రెగ్యులర్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ రంగ కార్మికులు, సేవా రంగ మరియు నిర్మాణ రంగ కార్మికులు, స్కీమ్ కార్మికులు, మోటారు కార్మికులు, గిగ్ కార్మికులు, ఐటీ రంగ కార్మికులు అందరూ 2026 ఫిబ్రవరి 12వ తేదీన ఒక రోజు సమ్మె ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో హెచంఎస్ కొత్తగూడెం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గోదావరిలోయ బొగ్గగని కార్మిక యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ రవి, ఉప్పర బోయిన రాంమ్మూర్తి మలూగూరి సుగుణ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే లక్ష్యం జల్ శక్తి అంకల్ ను పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ప్రతి ఇంటికి నాణ్యమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా "జల్ శక్తి అంకల్" ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా స్థాయి త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 1వ తేదీ నుండి 20 రోజులపాటు ప్రత్యేక కార్యాచరణగా జల్ శక్తి అంకల్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరాలో ఉన్న లోపాలను గుర్తించి, వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయడానికి గ్రామ, మండల స్థాయిలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి, ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే గుర్తించి సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి, వివరాలతో కూడిన నివేదికలు తయారు చేయాలని ఆదేశి చారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చోట కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం, మరమ్మత్తులు, అదనపు వనరుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రజలకు నీటి వృధా నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రహదారుల వెంట, పైపులైన్ల ద్వారా జరుగుతున్న నీటి లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించి, త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ లు, తిరుమలేష్, నళిని, జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా అదనపు డిఆర్డిఓ రవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం




■ సిపి అంబర్ కిషోర్ ఝా

చర్చ, మంచిర్యాల:రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలందరూ కలిసి పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో, మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపి అరైవ్ అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వాహనదారులు ఇంటి నుంచి బయలుదేరి సురక్షితంగా గమ్యాన్ని చేరి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటించడం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సమాజానికి సంబంధించిన అంశమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.

హెల్మెట్ ప్రాముఖ్యత అందరికీ తెలిసినప్పటికీ, దాన్ని ధరించకపోవడమే అనేక ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు శాశ్వత అంగవైకల్యంతో జీవితాంతం బాధపడాల్సి వస్తోందన్నారు. ఎక్కువగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రమాదం జరిగిన ప్రదేశాలను కమిటీ సభ్యులు పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించి, ఆ ప్రాంతంలో మళ్లీ ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్?లో వెళ్లడం, డ్రైవింగ్ సమయంలో సెల్?ఫోన్ వినియోగించడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, అతివేగం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు.

ప్రమాదాల రహిత కమిషనరేట్గా తీర్చిదిద్దేందుకు మూడు విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అవి ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ (అవగాహన), ఎన్ ఫోర్స్ మెంట్ (కఠిన అమలు) అని వివరించారు.సమాజంలోని మారుమూల ప్రాంతాల వరకు సమాచారాన్ని చేరవేసే శక్తి మీడియాకు ఉన్నందున, పోలీస్ శాఖతో సమన్వయంతో మీడియా రోడ్డు భద్రత సందేశాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సీపీ కోరారు. అందరం కలిసిఅరైవ్ అలైవ్ లక్ష్యంగా ప్రమాదాల నివారణ,సురక్షిత ప్రయాణం, క్షేమంగా గమ్యం చేరే వాతావరణాన్ని ఏర్పాటు చేద్దామని పిలుపునిచ్చారు.

## ఇంటి నుంచి కేసు నమోదు చేసే అవకాశం





హైదరాబాద్ :మహిళలు చదువుకోవడానికి పాఠశాలకు, కార్యాలయాలకు వెళ్లే సందర్భాల్లో ఆకతాయిల నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. ఇలాంటి సందర్భాలలో వారిలో వారే బాధపడుతూ విషయాన్ని ఎవరికీ చెప్పలేక, ఏం చేయాలో తెలియక ఎందరో వనితలు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ముందడుగు వేసింది. కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్కు వెళ్లకుండానే ఫిర్యాదు చేసుకొనే విధానానికి శ్రీకారం చుట్టింది.ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో పోలీసులే బాధితుల ఇంటికి వెళ్లి కేసు నమోదు చేయాలని రాష్ట్ర పోలీస్ శాఖ నిర్ణయించింది. తీవ్రమైన నేరం బారిన పడినప్పుడు బాధితులు మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ ఈ సౌలభ్యాన్ని కల్పించబోతోంది. ఈ విధానం అమలుకు సీఐడీ ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్వోపీ) రూపొందించింది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్వో)లు ఈఎస్వోపీని అనుసరించాలని సీఐడీ చీఫ్ చారుసిన్హా ఆదేశించారు.పోలీస్ స్టేషన్కు వెళ్లాల్సిన అవసరం లేదు : నేరం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే స్పందించి జీరో ఎఫ్ఐఆర్ సహా ఏ రూపంలోనైనా కేసు నమోదు చేయాలని భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) నిబంధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధితుల గౌరవానికి, హక్కులకు భంగం కలిగించకుండా పోలీస్ సేవలందించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సీఐడీ ప్రకటించింది. బాధితులు పోలీస్? స్టేషన్?కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఎఫ్?ఐఆర్? నమోదు చేయాలని నిర్ణయించడం దేశంలోనే తొలిసారి కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## వీధి కుక్కల హత్యలపై యాచారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు



రంగారెడ్డి జిల్లా, జనవరి 21: ఇటీవల దేశ వ్యాప్తంగా వీధి కుక్కలపై దాడులు, వాటిని హతమార్చడం వంటి ఘటనలు తరచూ వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఈ ఘటనలపై పలుచోట్ల యానిమల్ లవర్స్ ఫిర్యాదులు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా.. వీధి కుక్కలను హతమార్చిన ఘటనపై యాచారం పోలీస్ స్టేషన్?లో కేసు నమోదైంది. సదరు గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం సుమారు 100 వీధి శునకాలను హతమార్చిన విషయం స్థానికంగా చర్చనీయాంశమైంది.ఈ ఘటనపై ఢిల్లీకి చెందిన 'స్ట్రే యానిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా' వీధి కుక్కల సంరక్షణ ప్రతినిధులు యాచారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ నందీశ్వర్?రెడ్డి తెలిపారు. ఇటీవల కామారెడ్డి, హన్మకొండ జిల్లాల్లోనూ వరుసగా కుక్కలను హతమార్చుతున్న వార్తలపై జంతు ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రేమజంటను కారులో బలవంతంగా తీసుకెళ్లి



మెదక్, జనవరి 21: నర్సాపూర్ మండలం చాకరిమెట్ల అటవీ ప్రాంతంలో దారుణ సంఘటన జరిగింది. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సూరయికుంట తండాకు చెందిన దేవీసింగ్ అనే యువకుడిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు విచక్షణా రహితంగా దాడి చేశారు. యువకుడిపై దాడికి ప్రేమ వ్యవహారమే కారణంగా తెలుస్తోంది. సంగారెడ్డి జిల్లా కంది మండలం బ్యాతోల్ గ్రామానికి చెందిన ఓ యువతితో దేవీసింగ్?కు ప్రేమ వ్యవహారం ఉంది. నర్సాపూర్ బస్టాండ్ వద్ద ప్రేమజంట ఉన్న సమయంలో కొందరు దుండగులు అక్కడకు వచ్చి.. అమ్మాయితో పాటు యువకుడినీ కారులో బలవంతంగా తీసుకెళ్లారు.ఆపై.. చాకరిమెట్ల అటవి ప్రాంతంలో యువకుడిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. దుండగుల దాడిలో దేవీసింగ్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్?లోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై యువకుడి కుటుంబ సభ్యులు నర్సాపూర్ పోలీస్?స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.యవకుడిపై దాడి జరిగిన స్థలాన్ని పరిశీలించారు పోలీసులు. అయితే యువకుడిపై దాడికి పాల్పడింది ఎవరు? ప్రేమ వ్యవహారమే కారణమా.? లేక ఇంకేదైనా ఉందా.? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ కేసును త్వరలోనే ఛేదించి నిందితులను పట్టుకుంటామని పోలీసులు చెప్పారు.

## ప్రతి సెమిస్టర్లో 75 శాతం హాజరు విధిగా ఉండాలి



రామగిరి, జనవరి 21 : మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల?ని, ఆ దిశగా ప్రతి విద్యార్థి ప్ర?తి సెమిస్టర్ లో 75 శాతం హాజరు ఉండేలా చూడాల?ని లేని పక్షంలో పరీక్షలకు అనుమతించవద్దని ఎంజీయూ వీసీ ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్ డిగ్రీ క?ళాశాల?ల ప్రిన్సిపాల్స్?కు సూచించారు. ఎంజీయూ పరిధిలోని ఉమ్మడి న?ల్ల?గొండ? జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్?కు బుధవారం ఎంజీయూలో అకాడమిక్ అంశాలపై వర్సిటీ ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు నైపుణ్యాభివృద్ధికి ప్రతి విద్యా సంస్థ కృషి చేయాలన్నారు.అంతే కాకుండా ప్రతి కళాశాలలో విద్యార్థులు, అధ్యాప?కులకు విధిగా బయో మెట్రిక్ హాజరు అమలు చేయాలన్నారు. మన ప్రాంత విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించేలా విద్యా ప్రణాళికలు ఉండాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ప్రొ.అల్వాల రవి మాట్లాడుతూ.. పలు అకాడమిక్ అంశాలను తెలిపారు. ఆడిట్ సెట్ డైరెక్టర్ డా. వై. ప్రశాంతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆడిట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.జయంతి, సీనియర్ అసిస్టెంట్ సరిత, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## కాకినాడ పీబీసీ కాల్వలో స్పిరిట్ లారీ బోల్తా ప్రజలకు అధికారుల హెచ్చరికలు

**కాకినాడ, జనవరి 21:** తొండంగి మండలం ఏవీ నగరం పీబీసీ కాల్వలో ఓ స్పిరిట్ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కాల్వలో స్పిరిట్ కలిసిపోయి నీరంతా కలుషితమైంది. పీబీసీ కాల్వ ద్వారా తొండంగి మండలంలోని 16 గ్రామాలకు తాగునీటి సరఫరా అవుతోంది. ఈ ప్రమాదం వల్ల ఏవీ నగరం పంపింగ్ స్కీమ్ నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు.



తాత్కాలికంగా ఆ నీటిని తాగవద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ విషయమై తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య స్పందించారు. అధికారులతో మాట్లాడి ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేయమని సూచించారు. శుభ్రమైన తాగునీరు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం కావడంతో.. సమస్యా పరిష్కారం కోసం అధికారులతో ఎమ్మెల్యే చర్చలు నిర్వహించారు. ప్రస్తుతం.. కాల్వలో నీటిని శుభ్రం చేసే పనులు, ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ప్రజలు హెచ్చరికలను పాటించి, బాటిల్ వాటర్ లేదా ఇతర సురక్షిత మార్గాల్లో తాగునీటిని వాడాలని సూచిస్తున్నారు. ఈ సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు చేపట్టారు.

## ఏపీ లిక్కర్ కేసు సుప్రీం కోర్టులో నిందితులకు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, జనవరి21 :** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో నిందితులకు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ట్రయల్ కోర్టు మంజూరు చేసిన డీఫాల్ట్ బెయిల్‌ను రద్దుచేస్తూ.. హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీం న్యాయస్థానం సమర్థించింది. నిందితులు దాఖలు చేసిన పిటిషన్?ను కొట్టివేస్తూ, రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది.సుప్రీంకోర్టు ఆదేశాలివే.ఈ కేసు నేడు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పులో తాము జోక్యం చేసుకోలేమని ఈ మేరకు ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితులు తమకు బెయిల్ కావాలంటే సంబంధిత ట్రయల్ కోర్టులోనే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ వేసుకోవాలని ఆదేశించింది.మధ్యంతర రక్షణ పొడిగింపుఅయితే.. ఈ కేసులో



నిందితులకు తక్షణమే అరెస్ట్ ముప్పు లేకుండా కొంత ఉపశమనం కలిగించింది సుప్రీం కోర్టు. గతంలో (నవంబర్ 26న) సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర రక్షణ ఉత్తర్వులు ప్రస్తుతం కొనసాగుతాయని తెలిపింది. ఒకవేళ ట్రయల్ కోర్టులో బెయిల్ రాకపోతే.. తిరిగి హైకోర్టును ఆశ్రయించేందుకు వీలుగా నిందితులకు నాలుగు వారాల పాటు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంటే వచ్చే నెలరోజుల వరకు వారికి అరెస్ట్ నుంచి రక్షణ ఉంటుంది.అసలు వివాదం ఏమిటి?ఏపీ లిక్కర్ కేసులో దర్యాప్తు సంస్థలు సకాలంలో ఛార్జ్?షీట్ దాఖలు చేయలేదని పేర్కొంటూ ట్రయల్ కోర్టు నిందితులకు 'డీఫాల్ట్ బెయిల్' మంజూరు చేసింది. అయితే.. దీనిపై ఏపీ ప్రభుత్వం(సిట్) హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఆ డీఫాల్ట్ బెయిల్?ను రద్దు చేసింది. నిందితులు దీనిని సవాల్ చేసినప్పటికీ.. సుప్రీంకోర్టు, హైకోర్టు నిర్ణయమే సరైనదని అభిప్రాయపడింది.

## చట్ట సభల్లో నో వర్క్ నో పే స్పీకర్ అయ్యన్న సంచలన కామెంట్స్

**అమరావతి, జనవరి 21:** లక్నోలో జరుగుతున్న అఖిల భారత సభాపతుల సమావేశంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నో వర్క్.. నో పే' అనే విధానం చట్టసభల్లోనూ రావాలని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా చట్టం చేయాలని.. దానికి సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఆయా విభాగాల్లో ఉద్యోగులు విధులకు హాజరు కాకపోతే.. సంబంధిత



అధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం సహా వారి వేతనాలు నిలిపి వేస్తున్నారన్నారు. మరి తాము ఎన్నుకున్న ఎమ్మెల్యేలు సభకు రానప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అయ్యన్న తెలిపారు. 2024 ఎన్నికల తర్వాత అసెంబ్లీకి ఒక్కరోజు కూడా రానివారు ఉన్నారని.. కనీసం సభలో జరిగే ప్రశ్నోత్తరాలు, చర్చల్లోనూ పాల్గొనడం లేదని ఏపీ స్పీకర్ పేర్కొన్నారు. దీనివల్ల తమను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఇలా సభకు హాజరు కాకపోవడం వలన ప్రజల దృష్టిలో సభ్యులు చులకనవుతున్నారని చెప్పుకొచ్చారు. సభకు హాజరు కాకుండానే వారు వేతనాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంగా.. 'నో వర్క్.. నోపే' విధానానికి అనుగుణంగా చట్టం చేయాలని.. అఖిల భారత సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని కోరారు. సభకు రానివారిని రీకాల్ చేసే హక్కు ప్రజలకు కల్పించేలా చట్టం చేయాలని ఏపీ స్పీకర్ ప్రతిపాదించారు.

## టీడీపీ నేత బంగారయ్య హత్య కేసును ఛేదించిన పోలీసులు వైసీపీ నేతల అరెస్ట్

**కాకినాడ, జనవరి21 :** కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నేత బంగా రయ్య హత్య కేసులో ఏపీ పోలీసులు వేగంగా స్పందించారు. రాజకీయ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ హత్యకు సంబంధించి 12 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.హత్యకు కారణా లివే.పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ హత్యకు పాత కక్షలే ప్రధాన కారణమని వెల్లడించారు. ఈ నెల 16న రాత్రి నిందితులు ముందస్తు పథకం ప్రకారం మాటువేసి కత్తులు, రాడ్లతో టీడీపీ నేతలపై దాడికి తెగబడ్డారని తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బంగారయ్య.. ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు.నిందితుల వివరాలివే.అరెస్ట్ అయిన 12 మంది నిందితులు అధికారికంగా వైసీపీకి చెందిన నేతలుగా గుర్తించారు. ప్రధాన నిందితుడైన కోటనందూరు మండలం వైసీపీ మండల అధ్యక్షుడు చింతకాయల చినబాబు ఈ హత్యలో ప్రధాన సూత్రధారిగా ఉన్నారని పోలీసులు నిర్ధారించారు. మిగిలిన 11 మంది కూడా స్థానిక వైసీపీ కార్యకర్తలు, నాయకులని పోలీసులు




తెలిపారు.తుని వీధుల్లో నడిపించుకుంటూ. సాధారణంగా నిందితులను వాహనాల్లో తరలించే పోలీసులు.. ఈ కేసులో మాత్రం భిన్నంగా వ్యవహరించారు. నిందితులందరినీ తుని పట్టణంలోని ప్రధాన రహదారిపై పోలీసులు నడిపించారు. ప్రజలందరూ చూస్తుండగా నిందితులను రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నేరగాళ్లలో భయం పుట్టించేందుకే పోలీ సులు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది.రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ.టీడీపీ నేత బంగారయ్య హత్యతో అల్లిపూడి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితులు వైసీపీకి చెందిన కీలక నేతలు కావడంతో రాజకీయం గానూ ఈ కేసు ప్రాధాన్యం సంతరించుకుంది. పోలీసులు.. ఆ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.కోర్టుకు నిందితులు.అరెస్ట్ చేసిన 12 మంది నిందితులను కోర్టులో హాజరుపరిచి, రిమాండ్?కు తరలించనున్నారు. హత్యకు వాడిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇంకా ఎవరి ప్రమేయమైనా ఉందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రాజకీయ కక్షలు నిండు ప్రాణాలను బలితీసుకోవడం పట్ల సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.


## ఏపీ లిక్కర్ కేసులో నిందితులకు సిట్ కస్టడీ

**విజయవాడ, జనవరి21 :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు విచారణలో సిట్ అధికారులు వేగం పెంచారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న నిందితులను విచారించడం ద్వారా ఈ కుంభకోణంలో ఎవరెవరి హస్తం ఉంది? నిధుల మళ్లింపు ఎలా జరిగింది.? అనే కోణంలో సిట్ అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు.నిందితుల కస్టడీ వివరాలివే.. విజయవాడ కోర్టు ఆదేశాల మేరకు ఇద్దరు ప్రధాన నిందితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు.రోనక్ కుమార్: రోనక్ కుమాంను మూడు రోజుల పాటు సిట్ కస్టడీకి కోర్టు అనుమతించింది. రోనక్ కుమార్‌ను సిట్ కార్యాలయానికి తరలించి, ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి. మద్యం సరఫరా, లైసెన్సుల మంజూరులో జరిగిన అవకతవకలపై ఆయనను ప్రశ్నించే అవకాశం ఉంది.అనిల్ చోక్రా: అనిల్ చోక్రాను ఒక రోజు పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే.. భద్రతా కారణాల దృష్ట్యా అనిల్ చోక్రాను విజయవాడ జిల్లా జైల్లోనే విచారించాలని నిర్ణయించారు.తాజా సమాచారం ప్రకారం.. సిట్ అధికారులు ఇప్పటికే విజయవాడ జిల్లా జైలుకు చేరుకుని అనిల్ చోక్రాను విచారిస్తున్నారు. ఈ




విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. లిక్కర్ పాలసీలో జరిగిన లోపాలు, ఇతర నిందితులతో ఉన్న సంబంధాల గురించి సిట్ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు.. గుంటూరు జైల్లో ఉన్న మరికొంత మంది రిమాండ్ ఖైదీల గురించి కూడా సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.కేసు నేపథ్యమిదే.జగన్ హయాంలో మద్యం అమ్మకాలు, కంపెనీలకు చెల్లింపులు, డిజిటల్ పేమెంట్లకు సంబంధించిన లావాదేవీల్లో భారీ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. నాణ్యత లేని మద్యం సరఫరా చేసిన కంపెనీలకు ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారు? అనే విషయంపై సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. మద్యం దుకాణాల్లో కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు జరగడం వెనుక ఉన్న వ్యూహం ఏమిటి? అని నిందితులను నిలదీస్తున్నారు. మద్యం వ్యాపారంలో రాజకీయ నాయకులు, ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎంతవరకు ఉంది? అని ప్రశ్నిస్తున్నారు. నిందితులు ఇచ్చే సమాచారం ఆధారంగా.. మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా కీలక రాజకీయ నాయకులకు ఈ కేసుతో ఉన్న లింకులను ఛేదించేందుకు.. పక్కా ప్రణాళికతో సిట్ ముందడుగు వేస్తున్నట్లు సమాచారం. లిక్కర్ కేసులో సిట్ కస్టడీ విచారణ పూర్తి కాగానే.. సేకరించిన ఆధారాలను కోర్టుకు సమర్పించనున్నారు. ఈ స్కామ్ వల్ల రాష్ట్ర ఖజానాకు ఎంత నష్టం చేకూరింది? అనే దానిపై త్వరలోనే స్పష్టత రానుంది.


## ఏపీ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని చట్టబద్ధంగా ప్రకటించేందుకు రంగం సిద్ధమైంది. అమరావతిని రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అధికారికంగా వినతిపత్రం సమర్పించింది. 2024 జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో.. ఏపీకి రాజధానిని తప్పక ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో, రాజధానిగా అమరావతి ఎంపిక ప్రక్రియ, నిర్మాణ కార్యక్రమాలపై వివరాలను కూడా కేంద్రానికి నోట్ ద్వారా అందించారు.ఈ విషయమై.. కేంద్రం ఇప్పటికే అన్ని మంత్రిత్వ శాఖల నుంచి అభిప్రాయాలు సేకరించేసి, నీతి ఆయోగ్ అభిప్రాయాన్ని కూడా కోరినట్లు సమాచారం. ఈ ప్రక్రియ పూర్తయ్యాక పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా ప్రకటించేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం సూచించిన ప్రకారం.. 2024 జూన్? 2 నుంచి అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించేందుకు అన్ని చర్యలు కొనసాగుతున్నాయని తెలుస్తోంది.

## గ్రీన్ అమ్మోనియా కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి

**అమరావతి, జనవరి 21:** దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు, సీఈఓలతో భేటీ అవుతూ ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. తాజా గా.. జపాన్‌కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ ఛైర్మన్ యుకియో కానితో మంత్రి లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఏపీలోని గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు లోకేశ్.జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోని యా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు లోకేశ్. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-



పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని వెల్లడించారు. జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను ఏర్పాటు చేయాలని జెరా సంస్థ నిర్ణయించుకుంది. రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు జెరా సీఈవో యుకియో వెల్లడించారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల్ఎన్‌జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు.

## డ్వాక్రా మహిళలకు కీలక బాధ్యతలు.

**అమరావతి, జనవరి 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు కీలక బాధ్యతలు అప్పగిస్తోంది. గ్రూపుల్లోని మహిళలకు ఆధునిక సాంకేతికతను అందించేందుకు చర్యలు చేపట్టింది. డ్వాక్రా గ్రూపుల్లో యాక్టివ్?గా ఉండే మహిళల్ని 'ఈ-నారీ'లుగా ఎంపిక చేసి, వారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించనుంది. ప్రస్తుతం సంఘాల వివరాలను సీసీలు, ఏపీఎంలు మ్యాపింగ్ చేస్తున్నారు. ఎంపిక పూర్తయ్యాక, సీఆర్పీలతో కలిసి వారికి శిక్షణ ఇస్తారు. ఈ కొత్త కార్యక్రమం ద్వారా, డ్వాక్రా గ్రూపుల్లోని



మహిళలు సాంకేతికతను సులభంగా నేర్చుకుంటారు. 'ఈ-నారీ'లుగా ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణతో వారు తమ సంఘాల కార్యకలాపాలను మరింత మెరుగ్గా నిర్వహించగల రు.ప్రస్తుతం, సీసీలు, ఏపీఎంలు డ్వాక్రా సంఘాల వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగా, ఎవరు 'ఈ-నారీ'లుగా ఎంపిక కావాలో నిర్ణయిస్తారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత, వారికి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఈ శిక్షణలో, సీఆర్పీలు (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్) కూడా పాల్గొంటారు. వారు మహిళలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ విధంగా, డ్వాక్రా మహిళలు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని, తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకుంటారు.గ్రామాల్లో 'ఈ-నారీ'లను ఎంపిక చేస్తున్నారు. ప్రతి పది సంఘాలకు ఒక ఈ-నారీని నియమిస్తారు. 25 సంఘాలున్న గ్రామాల్లో ముగ్గురి వరకు, అంతకంటే ఎక్కువ ఉంటే మరో ఇద్దరిని సీఆర్పీలుగా ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ-నారీలు 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు కలిగి, 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగి ఉండాలి. ఎక్కువ చదువుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తారు.

## వైఎస్ జగన్ సంచలన నిర్ణయం పాదయాత్ర అప్పుడే.


**అమరావతి, జనవరి 21:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఏలూరు నియోజకవర్గం వైసీపీ నేతలతో సమావేశం సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ ప్రకటించారు. ఏడాదిన్నర కాలం ప్రజల్లోనే ఉంటానన్నారు. ఇక నుంచి ప్రతి శనివారం రోజున ఒక్కో నియోజకవర్గం నేతలతో భేటీ అవుతానని వైఎస్ జగన్ వెల్లడించారు. ఏలూరు నియోజకవర్గం నుంచే ఈ కార్యక్రమం మొదలుపెడుతున్నామన్నారు.వచ్చే నెల లేదా మార్చిలో ఏపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోందన్న వైఎస్ జగన్ .. కూటమి ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమేనన్నారు. కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగంతో ఏమైనా చేయవచ్చనే అహంకారంతో ఉన్నారన్న వైఎస్ జగన్.. రాష్ట్రంలో ఎక్కడా పోలీస్ వ్యవస్థ కనిపించడం లేదని ఆరోపించారు. ఆరోగ్య శ్రీని కనుమరుగు చేశారని..ఏలూరు నియోజకవర్గం నుంచే ఈ కార్యక్రమం మొదలుపెడుతున్నామన్నారు.వచ్చే నెల లేదా మార్చిలో ఏపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోందన్న వైఎస్ జగన్ .. కూటమి



ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమేనన్నారు. 108,104 వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి పాలనలో వ్యవసాయ రంగం నాశనమైందని ఆరోపించారు. ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత పెరిగిందన్న వైఎస్ జగన్.. చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని అన్నారు.మరోవైపు 2017లోనూ వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టారు. 2017లో ప్రజా సంకల్పయాత్రను ప్రారంభించిన జగన్.. 13 జిల్లాల మీదుగా 3648 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర సాగించారు. ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టాలను వింటూ సుదీర్ఘ పాదయాత్ర సాగించారు వైఎస్ జగన్. అనంతరం 2019లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. ఏకంగా151 సీట్లలో విజయం సాధించి అధికార పగ్గాలు చేపట్టింది.అయితే 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీని మళ్లీ నిలబెట్టాలంటే.. పాదయాత్రే మార్గమని వైఎస్ జగన్ ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభించి ఎన్నికల సమయానికి పూర్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

# కేంద్రం కీలక నిర్ణయం- బంగ్లాదేశ్‌లోని భారత అధికారుల కుటుంబ సభ్యులు స్వదేశానికి

**న్యూ ఢిల్లీ :** విధుల్లో భాగంగా బంగ్లాదేశ్‌లో ఉంటున్న దౌత్యవేత్తలు సహా ఇతర అధికారుల కుటుంబ సభ్యులను భారత్?కు తీసుకు రావాలని కేంద్రం నిర్ణయించింది. ఉద్రిక్త పరిస్థితులు, భద్రతా పరమైన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్‌లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఢాకాలోని హై కమిషన్‌తో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న అధికారులు తమ కుటుంబ సభ్యులను భారత్?కు తిరిగి పంపించాలని విదేశాంగ శాఖ సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అయితే వారిని భారత్?కు ఎప్పుడు తీసుకొస్తారో స్పష్టత లేదు. బంగ్లాదేశ్‌లోని అన్ని భార దౌత్య కార్యాలయాలు మూసివేయడం లేదని అధికారిక వర్గాలు తెలిపాయి. అవి పూర్తి స్థాయిలో కార్యకలాపాలు కొనసాగిస్తాయని చెప్పారు.భారత్‌కు ఢాకాలో హై కమిషన్? కార్యాలయంతో పాటు నాలుగు ప్రాంతాల్లో అసిస్టెంట్ హై కమిషన్ కార్యాలయాలు ఉన్నాయి. చటోగ్రామ్, ఖుల్నా, రాజ్‌షా హీస సిల్హెట్?లో దౌత్య కార్యాలయాలు ఉన్నాయి. బంగ్లాదేశ్?ను భారత దౌత్యవేత్తల, అధికారుల కుటుంబం లేనిదిగా ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంటే భవిష్యత్తులో అక్కడ విధులు నిర్వహించే భారత దౌత్యవేత్తలు, అధికారులు తమ కుటుంబాలను వెంట తీసుకెళ్లలేరు. ఈ విధానాన్ని ఇప్పటికే దాయాది దేశం పాకిస్థాన్‌లో కొనసాగుతోంది.గతేడాదిలో 645 మైనారిటీ దాడులుఅయితే బంగ్లాదేశ్?లో మైనారిటీలకు సంబంధించి గతేడాది 645 దాడులు జరిగినట్లు తాత్కాలిక సారథి మహమ్మద్? యూనస్?



కార్యాలయం వెల్లడించింది. వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు తెలిపింది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు పేర్కొంది. 71లో 50 ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేశారని, అంతే సంఖ్యలో నిందితులను అరెస్టు చేశారని చెప్పింది. మరో 21 ఘటనల్లో తగు చర్యలు తీసుకున్నారని తెలిపింది. అన్ని నేరాలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు బంగ్లాదేశ్? తెలిపింది.అయితే ఈ గణంకాలను బంగ్లాదేశ్ హిందూ బుద్ధిస్ట్ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ (బీహెచ్‌బీసీయూసీ) ఖండించింది. 2025 డిసెంబర్?లో 10 హత్యలతో సహా 51 హింస ఘటనలు నమోదైనట్లు తెలిపంది. 10 హత్యల్లో ఏడుగురు హిందువులు మృతి చెందినట్లు పేర్కొంది. 2025 జనవరి నుంచి మార్చి మధ్యలో మైనారిటీలపై 142 దాడులు జరగ్గా, జూన్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో కేవలం "దైవదూషణ" ఆరోపణలతోనే సుమారు 71 దాడి ఘటనలు నమోదయ్యాయి.మైనారిటీలపై వరుస దాడులు2024 ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే హసీనా ప్రభుత్వం కూలిపోవడానికి కీలక పాత్ర పోషించిన రాజకీయ కార్యకర్త ఉస్మాన్? హాదీ ఇటీవల హత్యకు గురైయ్యాడు. ఎన్నికల ప్రచారంలో ఉండగా అతడిపై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఆ తర్వాత సింగపూర్? ఆస్పత్రిలో చికిత్స పొందతూ మరణించారు. దీంతో బంగ్లాదేశ్?లో అల్లర్లు ప్రారంభయ్యాయి. భారత్?కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో బంగ్లాదేశ్?లో ఉంటున్న హిందువులపై దాడి చేశారు. ఇప్పుడు వరకు దాదాపు 10 మంది హిందువులు దాడులుకు బలయ్యారు.దీనిపై జనవరి 9న భారత్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. మతపరమైన హింసను అరికట్టడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని భారత్? డిమాండ్ చేసింది. ఆ తర్వాత కూడా మరో వ్యక్తిపై దాడి జరిగింది. బంగ్లాదేశ్?లో రాజకీయ అస్థిరత ఏర్పడినప్పటి నుంచి మైనారిటీలపై దాడులు పెరిగాయి. ముఖ్యంగా హిందువుల ఇళు ,, వ్యాపార సంస్థలు, దేవాలయాలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. దుండగులు చిన్నపాటి సాకులతో లేదా దొంగతనం ముసుగులో హత్యలకు పాల్పడుతున్నారు.

# ఎన్డీఏలో చేరిన ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్

**తమిళనాడు:** అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడు రాజకీయాల్లో పొత్తుల పర్వం మొదలైంది. ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ ఎన్‌డీఏ కూటమిలో చేరారు. ఈ మేరకు చెన్నైలో తమిళనాడు బీజేపీ ఎన్నికల ఇన్?ఛార్జ్ పీయూష్ గోయల్?ను కలిసి తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా టీటీవీ దినకరన్ మాట్లాడారు. రాజీ పడిన వారు ఎప్పుడు ఓడిపోరని అన్నారు. ఇదొక కొత్త ప్రారంభమని తెలిపిన ఆయన దివంగత మాజీ సీఎం




జయలలిత మద్దతుదారులుగా తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. వ్యక్తిగత వైరుధ్యాలు పక్కనపెట్టి తమిళనాడు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎన్‌డీఏలో చేరానని తెలిపారు.దినకరన్? మళ్లీ ఎన్‌డీఏ కూటమిలో చేరడం సంతోషకరమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అన్నారు. డీఎంకే అసమర్థ పాలన, ఆ పార్టీ నాయకులు చేసిన అవినీతిని తమిళనాడు ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. 2024 లోక్?సభ ఎన్నికల్లో దినకరన్ పార్టీ ఎన్?డీఏ కూటమిలో భాగంగా పోటీ చేసింది. అయితే గతేడాది కూటమి నాయకత్వ బాధ్యతలను పళనిస్వామికి అప్పగించగా ఆయన వ్యతిరేకించారు. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీతో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించినా అది సఫలం కాలేదు. చివరకు మళ్లీ ఎన్డీయే కూటమిలో చేరారు.

# తలరాత రాసి ఉంటే మా అన్న సీఎం అవుతారు



**బెంగళూరు:** అధికారం శాశ్వతం కాదు, అంతకుమించి ఓపిక కూడా శాశ్వతమని చెప్పలేమని తలరాత రాసి ఉంటే మా అన్న డీకే శివకుమార్ సీఎం అవుతాడని మాజీ ఎంపీ డీకే సురేశ్ అన్నారు. సదాశివనగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించారన్నారు. ఎమ్మెల్యేలను దృష్టిలో ఉంచుకుని వేచిచూస్తున్నామన్నారు. రాజకీయాలే కాదు ఏ రంగంలోనైనా ఉన్నతస్థానం అంత సులువుగా దక్కదు.ముఖ్యమంత్రి పదవి మా అన్నకు అంత సులువుగా లభించనుందని చెప్పలేం. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. మా లక్ష్యం 2028 ఎన్నికలు అన్నారు. పార్టీ, ఎమ్మెల్యేలు, కార్యకర్తలను దృష్టిలో ఉంచుకుని ఓపికగా ఉన్నామన్నారు. పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నందున క్రమశిక్షణ కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఉపాధి పథకంలో మార్పుల ద్వారా రైతు కూలీలకు అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామి రాష్ట్ర రాజకీయాలకు తిరిగి వస్తే స్వాగతమన్నారు.మేము జాతీయ రాజకీయాల్లోకి వెళ్లమని సూచించినవారం కాదని, అలా అని రాష్ట్ర రాజకీయాలకు రావాలని కోరమన్నారు. వారి పార్టీకి ఆయనే అధిపతి అని, ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల గడువు ఉందన్నారు. శాసనసభ సమావేశాలు ముగిశాక అధిష్ఠానం ఢిల్లీకి పిలించే అవకాశం ఉందన్నారు. అవకాశం ఎప్పుడు, ఎలా వస్తుందో చెప్పలేమంటూ సమావేశాన్ని ముగించారు.

# ప్రపంచ ఆర్థిక శక్తులతో భారత్‌కు బలమైన సంబంధాలు

**దావోస్ :** వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్?లో సదస్సులో కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ దావోస్: వైష్ణవ్ కీలక కామెంట్స్ చేశారు. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక శక్తులతో భారత్ అన్ని రంగాల్లోనూ బలమైన సంబధాలను కొనసాగిస్తోందన్నారు. దావోస్ సదస్సు అనేది దేశాల మధ్య అధికారిక వాణిజ్య ఒప్పందాల కోసం కాదని, ఆలోచనలను పంచుకోవడానికి, ద్వైపాక్షిక చర్చలు జరపడానికి ఉద్దేశించిన వేదిక అన్నారు. ఆధునిక సాంకేతికతను దేశ పౌరులందరికీ ఎలా అందిస్తుందో వివరించడానికి భారత బృందం అన్ని ప్రధాన సమావేశాలలో పాల్గొంటోందని తెలిపారు.దావోస్‌లో అమెరికా ప్రతినిధి బృందంతో భారత బృందం సమావేశం అవుతుందా? అని అడిగిన ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ సమాధానమిచ్చారు. "దావోస్ ఫార్మాట్ సాధారణంగా ప్యానెల్ చర్చలు, ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించడానికి ఉద్దేశించినది. వాణిజ్య సమావేశాలు దేశాల సొంత షెడ్యూల్స్ ప్రకారం జరుగుతాయి. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో భారత్ మంచి సంబంధాలను కలిగి ఉంది" అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.భారత ప్రతినిధి బృందం దావోస్ సదస్సు, అక్కడ జరిగే అన్ని ప్రధాన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటోందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి



దేవేంద్ర ఫడణవీస్ కూడా తనతో దావోస్ సదస్సుకు వచ్చారని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భారత్ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై చర్చలు దావోస్ సదస్సులో ప్రధాన వేదికగా మారుతున్నాయని అభిప్రాయపడ్డారు. దేశ ఉనికి దావోస్?లో బలంగా వినిపిస్తోందన్నారు. సాంకేతిక రంగంలో భారత్ పోషిస్తున్న నాయకత్వ పాత్ర, సమ్మిళిత వృద్ధి అన్ని వేదికలలో ప్రధాన చర్చనీయాంశంగా ఉంటోందని స్పష్టం చేశారు.ఐదు రోజులపాటు సదస్సువరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 56వ వార్షిక సమావేశం జనవరి 19న ప్రారంభమైంది. జనవరి 23తో ముగియనుంది. ఐదు రోజులపాటు జరగనున్న ఈ సదస్సుకు దావోస్ వేదికైంది. ఈ సమావేశానికి 130కి పైగా దేశాల నుంచి దాదాపు 3,000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. వీరిలో పారిశ్రామికవేత్తలు, ప్రపంచ నాయకులు, పలు కంపెనీలకు చెందిన సీఈఓలు, ఆవిష్కర్తలు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు, నిపుణులు ఉన్నారు.సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా ప్రధాని మార్క్? కార్నీ, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్క్, ఐరోపా కమిషన్? అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లెయెన్, చైనా ఉప ప్రధాని హీ లీఫెంగ్, స్విట్జర్లాండ్ అధ్యక్షులు గయ్ పర్మెలిన్, పాకిస్థాన్? ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాలస్తీనా ప్రధాని మహమ్మద్? ముస్తాఫా, ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు హాజరవుతున్నారు. దావోస సదస్సు భారత్? నుంచి భారీగానే ప్రతినిధులు పాల్గొంటున్నారు. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రహ్లాద్? జోషి, కె.రామ్మోహన్ నాయుడు, సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, హిమంత బిశ్వ , మోహన్ యాదవ్, హేమంత్ సోరెన్ హాజరయ్యారు.

# ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరం

**న్యూ ఢిల్లీ :** భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలనేనని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. టెర్రరిజాన్ని ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రపంచం సహించకూడదని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. దిల్లీలో స్పెయిన్ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బారెస్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఈ క్రమంలో ఇరుదేశాలు ఎదుర్కొంటున్న ఉమ్మడి సవాళ్ల గురిం చి కీలక వ్యాఖ్యలు చేశారు."ప్రపంచంలో పరిణామాలు క్రమంగా మారుతున్నాయి. ఉమ్మడి సవాళ్లపై దేశాలు పరస్పరం సహకరిం చడం గతంలో కంటే ఇప్పుడు చాలా అవసరం. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ సహకారం మరింత అవసరం. భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలు. ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలు సహించకూడదు. టెర్రరిజం పట్ల జీరో టాల రెన్స్ ప్రదర్శించాలి." అని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు.అలాగే స్పెయిన్‌లోని కార్డోబాలో జనవరి 18న జరిగిన రైలు ప్రమాదంపైనా జైశంకర్ స్పందించారు. ఆ రైలు యాక్సిడెంట్‌లో మరణించిన 40 మంది మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలువాలని



ఆకాక్షించారు. కాగా, పట్టాలు తప్పిన హైస్పీడ్? రైలును మరో హైస్పీడ్ రైలు ఢీకొనడంతో స్పెయిల్‌లో దుర్ఘటన జరిగింది. ఈ యాక్సిడెంట్‌లో 40 మంది చనిపోగా, మరో 150 మందికిపైగా గాయపడ్డారు., స్పెయిన్ స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉన్నాయి. ఇరుదేశాలు మధ్య దౌత్య సంబంధాలు ఈ ఏడాది 70వ వార్షికోత్సవాన్ని జరుపుకుం టున్నాయి. వచ్చే నెలలో భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌ను నిర్వహిస్తో ంది. ఏఐ పట్ల మా విధానం అందరినీ కలుపుకొని వెళ్లడమే. వడోదరలోని ఎయిర్‌బస్-టాటా జ-295 ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను 2024 అక్టోబరులో సంయుక్తంగా ప్రారంబి ,ంచాం. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ఫ్యాక్టరీ నుంచి మొదటి మేడ్ ఇన్ ఇండియా జ-295 విమానం బయటకు వస్తుందని మేము ఆశిస్తున్నాం.-- జైశంకర్, కేంద్ర విదేశాంగ మంత్రి యోగా, ఆయుర్వేదం, దేశ సంస్కృతి స్పెయిల్?లో ప్రాచుర్యం పొందాయి : జైశంకర్అలాగే ఇరుదేశాల మధ్య ఉన్న సాంస్కృతిక సంబంధాలను జైశంకర్ హైలెట్ చేశారు. యోగా, ఆయుర్వేదం, భారతీయ సంస్కృతి పొందాయని అన్నారు. స్పానిష్ భాష, సంస్కృతిపై భారత్?లో ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. "యూరోపిన్ యూనియన్?లో భాగమైన స్పెయిన్ భారతదేశ అగ్ర వాణిజ్య భాగస్వాములలో ఒకటి. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 8 బిలియన్ డాలర్లు దాటింది. ఆర్థిక భాగస్వామ్యం ఇరు దేశాల బంధాలకు ఒక కీలకమైన స్తంభంలాంటిది. స్పానిష్ కంపెనీలు భారత్?లో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీలలో పెట్టుబడులు పెడుతున్నాయి. భారతీయ కంపెనీలు స్పెయిన్?లో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమోటివ్ భాగాలలో ఇన్వెస్ట్ చేస్తున్నాయి. ఈ వ్యాపార సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి భారత్ కృషి చేస్తోంది. " అని జైశంకర్ వెల్లడించారు.

# ఉద్ధవ్‌కు షాక్ షిండే వర్గానికి మద్దతు ప్రకటించిన ఎంఎన్‌ఎస్

**కల్యాణ్:** మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఠాక్రే సోదరులు కలిసి పనిచేసినప్పటికీ.. తాజాగా ఉద్ధవ్ ఠాక్రేకు గట్టి దెబ్బ తగిలింది. రాజ్ ఠాక్రే సారథ్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ ) కల్యాణ్-డోంబివిలి కార్పొరేషన్?లో ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేనకు మద్దతు ప్రకటించింది. కేడీఎంసీ ఎన్నికల్లో శివసేన(యూబీటీ), రాజ్? ఠాక్రే ఎంఎనస్ కలిసి పోటీ చేశాయి. అయితే.. ఎన్నికల ఫలితాలు వెలువడిన



అనంతరం షిండే వర్గానికి ఎంఎన?స్ మద్దతు ప్రకటించడంతో ఉద్ధవ్ వర్గానికి షాక్ తగలింది.ఎంఎనస్ వర్గాల సమాచారం ప్రకారం.. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పొత్తుపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్థానిక నేతలను రాజ్ ఠాక్రే సూచించారు. దీంతో కల్యాణ్-డోంబివిలి ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని షిండే శివసేనకు మద్దతివ్వాలని స్థానిక నాయకత్వం నిర్ణయం తీసుకుంది.కల్యాణ్-డోంబివిలి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 122 స్థానాలకు షిండే శివసేన 53 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 50 సీట్లు దక్కించుకుంది. శివసేన(యూబీటీ) 11, ఎంఎనస్ 5, కాంగ్రెస్ 2, ఎన్‌సీపీ(ఎస్‌పీ) ఒక స్థానం గెలుచుకున్నాయి. ఎంఎన?స్ మద్దతుతో షిండే శివసేనకు 58 మంది కార్పొరేటర్ల మద్దతు లభించింది. దీంతో అధికార మహాయుతి కూటమి కేడీఎంసీపై పట్టు సాధించినట్టైంది.

# ఉపాధి హామీ పథకం అంతానికి కుట్ర

**న్యూ ఢిల్లీ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా అంతం చేయడానికి కుట్ర పన్నుతోందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. తన సొంత నియోజకవర్గమైన ఉత్తర్‌ప్రదేశ్ లోని రాయ్‌బరేలీలో మంగళవారం పర్యటించిన ఆయన, కార్య కర్తల సమావేశంలో మోదీ సర్కార్ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక అపూర్వమైన బహుమతి లభించింది. తన తాతయ్య ఫిరోజ్ గాంధీకి చెందిన దశాబ్దాల నాటి డ్రైవింగ్ లైసెన్స్ ఆయన చేతికి చిక్కడంతో రాహుల్ భావోద్వేగానికి లోన య్యారు.మహాత్ముడిని అవమానించారుకేంద్రం కొత్తగా తీసుకొ చ్చిన చట్టంపై రాహుల్ మండిపడ్డారు. "యూపీఏ హయాంలో మేం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం మార్చేసి ంది. 20 ఏళ్ల నాటి చట్టాన్ని రద్దు చేసి, డిసెంబర్ 18, 2025న కొత్త చట్టాన్ని (వీబీ-జీ రామ్ జీ బిల్లు) పార్లమెంటులో ఆమోదిం పజేసుకుంది. ఇందులో నుంచి 'మహాత్మా గాంధీ' పేరును తొలగించారు. ఇది జాతిపితను ఘోరంగా అవమానించడమే. కేవలం పేరు మార్చడమే కాదు, పేదలకు ఉన్న రక్షణ కవచాన్ని కూడా తొలగించారు. ఇది ప్రజాస్వామ్య మూలాలపై జరిగిన దాడి" అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.అదానీ, అంబానీల కోసమేనామోదీ విధానాలు కార్పొరేట్లకు కొమ్ముకాసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. "ప్రధాని మోదీకి ఉపాధి హామీ పథకం అంటే గిట్టదు. ఆయన గతంలోనే పార్లమెంటులో ఈ పథకం ఎందుకూ



పనికిరాదని ఎగతాళి చేశారు. ఇప్పుడు దాన్ని పూర్తిగా ఎత్తేయాలని చూస్తున్నారు. పేద కార్మికులకు దక్కాల్సిన డబ్బును, అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు మళ్లించడమే ఆయన లక్ష్యం. దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే ఉండాలని మోదీ కోరుకుంటున్నారు. మేం పేదలను కాపాడుతుంటే, మోదీ వారి పొట్ట కొడుతున్నారు" అని విమర్శించారు.రాష్ట్రాల మెడపై కత్తికొత్త చట్టంలోని నిబంధనలను రాహుల్ తప్పుబట్టారు. "కొత్త చట్టం ప్రకారం ఉపాధి హామీ నిధుల్లో 40 శాతం వాటాను రాష్ట్రాలే భరించాలి. ఇది సాధ్యమయ్యే పనేనా? బీజేపీ పాలిత రాష్ట్రాలు కచ్చితంగా తమ వాటా ఇవ్వవు. తద్వారా నిధుల లేమితో పథకం దానంతట అదే మూతపడుతుంది. ఇదే మోదీ అసలు ప్లాన్" అని రాహుల్ విశ్లేషించారు.ఢిల్లీ పెత్తనం వద్దుఉపాధి హామీ పథకం అమలుపై రాహుల్ స్పష్టమైన వైఖరిని వెల్లడిం చారు. "ఈ పథకాన్ని ఢిల్లీ నుంచో, లఖ్?నవూ నుంచో నడిపించకూడదు. అధికారుల పెత్తనం అస్సలు ఉండకూ డదు. ఇది పంచాయతీ స్థాయిలోనే అమలు కావాలి. గ్రామ ప్రధాన్‌లకే ఆర్థిక అధికారాలు ఉండాలి. అప్పుడే జవాబుదారీతనం ఉంటుంది" అని సూచించారు. దేశవ్యా ప్తంగా ఉపాధి హామీని రక్షిం చుకోవడానికి కాంగ్రెస్ 'ఎమ్‌జీఎన‌ఆర‌జీఏ బచావో సంగ్రామ్' పేరుతో ఉద్యమం చేస్తోందని, ఫిబ్రవరి 25 వరకు ఇది కొనసాగుతుందని తెలిపారుతాతయ్య లైసెన్స్ చూసిరాజకీయ విమర్శల మధ్య రాహుల్ పర్యటనలో ఒక ఉద్వేగభరిత సన్నివేశం చోటుచేసుకుంది. రాయ్‌బరేలీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించడానికి రాహుల్ వెళ్లారు. అక్కడ వికాస్ సింగ్ అనే నిర్వాహక కమిటీ సభ్యుడు రాహుల్‌కు ఒక పాత డ్రైవింగ్ లైసెన్స్‌ను అందజేశారు. అది మరెవరోది కాదు, రాహుల్ తాతయ్య, రాయ్‌బరేలీ మాజీ ఎంపీ ఫిరోజ్ గాంధీది. దశాబ్దాల క్రితం నాటి ఆ లైసెన్స్‌ను చూసి రాహుల్ ఆశ్చర్యపోయారు. దాన్ని చాలా ఆసక్తిగా, జాగ్రత్తగా పరిశీలించారు. వెంటనే తన ఫోన్‌లో ఆ లైసెన్స్‌ను ఫొటో తీసి, తన తల్లి సోనియా గాంధీకి వాట్సాప్‌లో పంపించారు.

# కూలిన మిలటరీ శిక్షణ విమానం కొనసాగుతున్న సహాయక చర్యలు

**లక్నో జనవరి 21:** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్‌లో మిలటరీ శిక్షణ విమానం కూలింది. ప్రయాగ్ రాజ్ నగర శివారులోని చెరువులో ఈ శిక్షణ విమానం కూలింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందగానే.. ఆర్మీ ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. చెరువులోని ఎయిర్ క్రాఫ్ట్? నుంచి పైలట్లను బయటకు తీశారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆర్మీ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు



# లోక్‌పాల్‌తోనే రాజకీయ అవినీతికి అడ్డుకట్ట !

త్వం శుంఠ అంటే..త్వం శుంఠ అన్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు నడుస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం..అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్‌ఎస్‌గా మారిన టిఆర్‌ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పుడే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పుడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవ్‌స్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్‌ఎస్ నేతల అవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది. ఈ క్రమంలో వీరి అవినీతిపై చర్యలు ఉంటాయనుకోవడం కూడా అత్యాశే అవుతుంది. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. రెండేళ్లుగా సాలీడు దారంలా సాగుతోంది. ఇందులో భాగంగా తాజాగా మాజీ మంత్రి హరీష్‌రావును సిట్ అధికారులు 7 గంటలపాటు విచారించారు. సిట్ విచారణపై ఇప్పుడు బిఆర్‌ఎస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే నాకు నోటీసులు ఇవ్వడం కాదని, రాజకీయంగా కొట్లాడుదాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం సహా అనేక అవినీతి కేసులు ఉన్నా ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తున్న అధికార కాంగ్రెస్ నేతలు తామూ అవినీతి బురదలో కూరుకు పోయారు. ఒక్కో మంత్రి మీద ఒక్కో అవినీతి బయటపడుతోంది. దీనినిబట్టి అవినీతి రాజకీయ పార్టీల హక్కుగా మారిందని అర్థం చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేసు, కాళేశ్వరం వంటివనన్నీ పిచ్చకుంట్ల, లొట్టపీసు కేసులని బిఆర్‌ఎస్ వాదిస్తోంది. కాగ్రెస్ పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని హరీష్ రావు వ్యాఖ్యానించడం, ఆయన తప్పించుకునే రాజకీయ తెలివిని ప్రదర్శించారని గుర్తించాలి. ఇకపోతే సింగరేణి సంస్థ నిబంధనలు మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బావమరిదికి రూ.1,600 కోట్ల టెండర్లు కట్టబెట్టారని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బొగ్గు కుంభకోణంపై నిగ్గు తేల్చడం కోసం సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అనేక కుంభకోణాలకు పాల్పడిందని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. మంత్రుల వద్ద వాటాల పంచాయితీ నడుస్తున్నదని దుయ్యబట్టారు. గతంలో సింగరేణిపై ఏ ప్రభుత్వం కూడా అజమాయిషి చేయలేదని, కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అజమాయిషీ చేస్తూ, తద్వారా సంస్థను నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. మొత్తానికి వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని అంటారు. అవినీతి ఆరోపణలను అవినీతి ఆరోపణలతో తిప్పికొట్టడం ఇప్పుడు రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. సింగరేణి సంస్థకు నష్టం చేకూరేలా చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చినప్పుడు దానిని సరిదిద్దుకొని సంస్థ ఖజానాకు గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీది. సింగరేణిపై కాంగరెస్, బిఆర్‌ఎస్ పార్టీలు గద్దల్లా పడి దోచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. బొగ్గు మంత్రిగా ఉన్నా కిషన్ రెడ్డి ఏం చేస్తున్నట్లు అన్నది చెప్పాలి. కేంద్రం నిజాయితీగా ఎందుకు వ్యవహరించడం లేదు. అవినీతిపరులను ఎందుకు బోను ఎక్కించడం లేదు. ఇవన్నీ శేష ప్రశ్నలు. సాధారణ టెండర్లలోనూ బిడ్ వేసే ముందు కాంట్రాక్టర్లు పనిచేసే ప్రాంతాన్ని సందర్శించి



టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాలతో బేరీజు వేసుకుంటారు. ప్రీబిడ్ సమావేశంలో తమ అనుభవాలు, సమస్యలు, అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచి పరిష్కారాలు, వెసులుబాట్లను ప్రతిపాదిస్తారు. కానీ సింగరేణి టెండర్లు మైనింగ్‌కు సంబంధించినవైనందున భౌగోళిక పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అవినీతి వ్యవహారాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కచ్చితంగా టెండర్ నోటిఫికేషన్‌లోనే కొత్త షరతులు పెట్టాల్సి ఉంటుంది. ఒడిశా అంగూల్ జిల్లాలోని నైని కోల్‌బ్లాక్‌ను 2015లో దక్కించుకున్న సింగరేణి సంస్థ, 2200 ఎకరాల విస్తీర్ణంలోని ఆ బ్లాకులో 200 ఎకరాల విస్తీర్ణానికి బీఆర్‌ఎస్ హయాంలోనే టెండర్లు పూర్తి చేసి, పనులు అప్పగించింది. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో ఐదేండ్ల పాటు బొగ్గు వెలికితీతకు పిలిచిన ఆ టెండర్లలో ఐదు సంస్థలు పోటీపడ్డాయి. చివరికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన వీపీఆర్ సంస్థ టెండర్ దక్కించుకున్నది. రోజుకు 30వేల క్యూబిక్ మీటర్ల ఓబీని ఈ సంస్థ వెలికి తీస్తున్నది. అతను కూడా రాజకీయ పార్టీకి చెందిన వాడే ఆవడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడింది. టెండర్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలనుకుంటే సైట్‌ను పరిశీలించిన ప్రతి కంపెనీకి ఇప్పటికే సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉన్నది. ఆ మేరకు సుశీ కంపెనీతో పాటు పలు కంపెనీలు కూడా పదేపదే అధికారులకు ఫోన్ చేసి తమకు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతున్నా అధికారులు జారీ చేయలేదంటే.. ప్రభుత్వ పెద్దల ఆదేశాల కోసం వేచి చూస్తున్నారనేది బహిరంగ రహస్యం. అయితే నైనీ టెండర్లకు సంబంధించి అసలు ఈ సర్టిఫికెట్ ఎవరు జారీ చేయాలనే దానిపైనా సింగరేణిలో స్పష్టత లేదనే ప్రచారం జరుగుతుందంటే పక్రియ ఎంత గుడ్డిగా కొనసాగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో విచారణ జరగాలి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో వస్తున్న ఆరోపణలపై విచారణ జరగాలి. బిఆర్ ఎస్ పదేళ్ల పాపాలపైనా విచారణ సాగాలి. చంద్రబాబు, జగన్ పా పాలపైనా విచారణ జరగాలి. అందుకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం.

---

# సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు

**• ముమ్మాటికీ విద్వేషపూరితమే అన్న మద్రాస్ హైకోర్టు**

చెన్నై,జనవరి21(ఆర్‌ఎన్‌ఎ):తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2023లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేష పూరితమైనవే అని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగమేనని వ్యాఖ్యానించింది. ఉదయనిధి వ్యాఖ్యలను విమర్శిస్తూ.. భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై దాఖలైన కేసును హైకోర్టు కొట్టేసింది. ఉదయనిధి 2023లో చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ.. మాలవీయ చేసిన పోస్టు నేరం కిందకు రాదని పేర్కొంది. సనాతన ధర్మాన్ని అనుసరించేవారే లక్ష్యంగా చేసిన రెచ్చగొట్టే ప్రసంగానికి అది ప్రతిస్పందన మాత్రమేనని స్పష్టం చేసింది. ఉదయనిధి ఉపయోగించిన పదజాలంపై అసహనం వ్యక్తంచేస్తూ.. ఆయన చేసిన వ్యాఖ్యలు విద్వేష పూరిత ప్రసంగం కిందకే వస్తాయని పేర్కొంది. తమిళనాడులో మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, ఇతర రాష్ట్రాల్లో కొన్ని కేసులు నమోదైన విషయాన్ని ప్రస్తావించింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అని వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది.



---

# నాకేదైనా జరిగితే... ఇరాన్ ఔట్

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**

**వాషింగ్టన్,జనవరి21:** ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వ్యాఖ్యలు చేశారు. తాజాగా మరోసారి అదేతరహా హెచ్చరికలు చేశారు. కాగా.. డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు నిరసనలు చేపడుతున్నారు. దీంతో తమ దేశంలో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఆయతుల్లా అలీ ఖమేనీ ఆరోపించగా.. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతు పలుకుతున్న సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ (ఎసజీని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించింది. ఇక ఈ నిరసనల్లో 5వేల మంది మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 26వేల మంది వరకు అరెస్టయినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ నిందించారు.



---

# ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ జోరు




**మూడు పార్టీల్లోనూ పెరిగిన ఆశావహులు**

**సమాచర సేకరణతో వడపోతలో పార్టీలు**

**నిజామాబాద్,జనవరి21:** ఉమ్మడిజిల్లాలో మున్సిపల్ ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. నిజామాబాద్ కార్పోరేషన్‌తో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లో పట్టుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు కసరత్తు మొదలు పెట్టారు. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో ఉన్నారు. అధజకార కాంగ్రెస్ పార్టీలో పోటీ పెరగింది. మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌గా మంత్రి ఉత్తమ్ నియామకం కావడంతో ఇప్పుడు నేతలంతా ఆయనను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఈ మేరకు కొందరు నేతలు హైదరాబాద్‌కు కూడా క్యూ కట్టారని సమాచారం. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే విజయం సాధించవచ్చన్న అంచనాతో ముఖ్య నేతలు కసరత్తు చేస్తున్నారు. టికెట్ల కోసం ఆశావహులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. నగర పాలక సంస్థ పరిధిలో 600లకు పైగా దరఖాస్తులు రాగా, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల నుంచి 400లకు పైగా అందాయి. ప్రతి డివిజన్, వార్డు నుంచి ముగ్గురు పేర్లను బీజేపీ హైకమాండ్‌కు పంపడానికి సర్వే చేపట్టారు. గెలిచే సీట్లను అంచనా వేస్తూ మజ్లిస్ అభ్యర్థులను రెడీ చేస్తున్నది. బీఆర్‌ఎస్ పట్టణ మీటింగ్‌లతో కేడర్‌లో కదలిక తేవడానికి ప్రయత్నిస్తున్నది. మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ప్రధానంగా పార్టీ కేడర్‌ను ఉత్సాహ పరుస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఒకటి రెండు రోజుల్లో విడుదలయ్యే సూచనల నేపథ్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆశావహులు భారీగా దరఖాస్తులు సమర్పించారు. నగరంలోని 60 డివిజన్లు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లోని 86 వార్డుల్లో ప్రతి వార్డుకు పదికి మించి దరఖాస్తులు వచ్చాయి. ప్రతి డివిజన్, వార్డు నుంచి ముగ్గురు అభ్యర్థుల పేర్లను హైకమాండ్‌కు పంపనున్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తో చర్చించేందుకు జిల్లా కాంగ్రెస్ నేతలు హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. నగర పాలక సంస్థపై దృష్టి సారించిన బీజేపీ ఆశావహుల నుంచి 500లకు పైగా అప్లికేషన్లు స్వీకరించింది. ఇన్‌చార్జిలుగా వచ్చిన ప్రభాకర్, కాంతారావు పక్రియను పర్యవేక్షించారు. ప్రతి డివిజన్‌కు ముగ్గురు అభ్యర్థులను సర్వే ద్వారా ఎంపిక చేసి స్టేట్ కమిటీకి పంపాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన కోర్ కమిటీలో ఎంపీ అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్?ఉన్నారు. బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. గత ఎన్నికల్లో నగర పాలక సంస్థలోని 60 డివిజన్లలో 16 డివిజన్లు గెలిచిన మజ్లిస్ ఈసారి 20 డివిజన్లలో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అభ్యర్థుల ఎంపిక పక్రియ పూర్తి చేసి అధిష్టాన ఆమోదానికి పంపింది. బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో 16 స్థానాలను టార్గెట్‌గా పెట్టుకున్న మజ్లిస్, ఆర్మూర్, భీంగల్‌లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. పోటీ చేయని చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలనే ఆలోచనలో ఉంది. మున్సిపల్ ఎన్నికలపై ఆసక్తి తగ్గిన కేడర్‌ను చైతన్యపర్చేందుకు బీఆర్‌ఎస్ నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం బోధన్‌లో, మంగళవారం నగరంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కేడర్‌లో కదలిక తీసుకురావడానికి ప్రయత్నించారు. బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్, ఇతర బిజెపి ఎమ్మెల్యేలు కూడా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ చేపట్టారు. గెలుపు గుర్రాలను అన్వేషిస్తున్నారు. మొత్తంగా మూడు పార్టీలు పోటాపోటీగా కసరత్తు చేస్తున్నాయి.

# టీ20 ప్రపంచ కప్ 15 జట్ల స్క్వాడ్స్ విడుదల



టీ20 ప్రపంచ కప్ కోసం 15 జట్లను ప్రకటించారు. అంతకుముందు, 15 మంది సభ్యులతో కూడిన టీం ఇండియా జట్టును ప్రకటించారు. దీని తర్వాత, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మరియు ఆస్ట్రేలియన్ క్రికెట్ బోర్డు టీ20 ప్రపంచ కప్ కోసం తాత్కాలిక జట్లను ప్రకటించాయి. ఇప్పుడు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మరియు ఆఫ్ఘనిస్తాన్ కూడా తమ టీ20 ప్రపంచ కప్ జట్లను ప్రకటించాయి. దీని ప్రకారం, రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 జట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.జింబాబ్వే: సికందర్ రజా (కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, ర్యాన్ బర్లే, గ్రేమ్ క్రీమర్, బ్రాడ్లీ ఎవాన్స్, ÷–లకైవ్ మదాండే, టినోటెండా మపోసా, తడివానాషే మారుమణి, వెల్లింగ్‌టన్ మసకద్జా, టోనీ మునియోంగా, తషింగా ముసెకివా, లబెస్సింగ్ ముజారబానీ, రిచెర్న్ నైగ్రరావానీ, ÷–లబెస్సింగ్ ముజారబానీ, ఇంగ్లాండ్ టీ20 జట్టు (తాత్కాలిక): హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కుర్రాన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టోంగ్, ల్యూక్ వుడ్.స్ట్రేలియా టీ20 జట్టు (తాత్కాలిక): మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, ÷–లగెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.ఒమన్ టీ20 జట్టు: జతీందర్ సింగ్ (కెప్టెన్), వినాయక్ శుక్లా, మహ్మద్ నదీమ్, షకీల్ అహ్మద్, హమ్మద్ మీర్జా, వసీం అలీ, కరణ్ సోనోవాల్, షా ÷సైల్, నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మెహమూద్, జై ఒడెదర, షఫీక్ జాన్, ఆశిష్ రమానంది, హసీన్ ఒడెదర, జితీన్.దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, డెవాల్డ్ బ్రీవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, క్వేనా మఫాకా, లుంగి ఎన్‌గిడి, జాసన్ స్మిత్, కార్బిన్, జార్జి లిన్నియా, జార్జి లిన్నియా.నెదర్లాండ్స్ టీ20 జట్టు: స్కాట్ ఎడ్వర్డ్స్ (కెప్టెన్), కోలిన్ అకెర్మాన్, నోహ్ క్రూస్, బాస్ డి లీడే, ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాసెన్, కైల్ ÷–లకైన్, మైఖేల్ లెవిట్, జాక్ లియోన్–కాచెట్, మాక్స్ ఓ'డౌడ్, లోగాన్ వాన్ బీక్, టిమ్ వాన్ మ్వెలోఫ్, టిమ్ వాన్ మ్వెలోఫ్ మీకెరెన్, సాకిబ్ జుల్ఫికర్.ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సైదిఖుల్లా అటల్, ఫజల్‌హాక్ ఫరూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్ హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీజే దర్విష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్.నమీబియా ÷20 జట్టు: గెర్హార్డ్ ఎరాస్మస్ (కెప్టెన్), జేన్ గ్రీన్, బెర్నార్డ్ స్కోల్ట్జ్, రూబెన్ ట్రంపెల్మాన్, ఏఏ స్మిత్, జాన్ ఫ్రీలింక్, లారెన్ స్టీన్‌క్యాంప్, మలన్ క్రుగర్, నికోల్ లాఫ్టీ–ఈటన్, జాక్ బ్రాసెల్, బెన్ షికోంగో, ఏఅ బాల్ట్, డిలాన్ లీచర్, చిఖ హీంగెబర్గ్, మాక్స్ హింగో.న్యూజిలాండ్ టీ20 జట్టు: మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, ÷–లగెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి.ఐర్లాండ్ టీ20 జట్టు: పాల్ స్టిర్లింగ్ (కెప్టెన్), మార్క్ అడైర్, రాస్ అడైర్, బెన్ కాలిట్జ్, కర్టిస్ కాంపర్, గారెత్ డెలానీ, జార్జ్ డాక్రెల్, మాథ్యూ హంఫ్రీస్, జోష్ లిటిల్, బారీ మెక్‌కార్తీ, హ్యారీ టెక్టర్, టిమ్ టెక్టర్, లోర్కాన్ టక్కర్, బెన్ వైట్, క్రెయిగ్ యంగ్‌బంగ్లాదేశ్: లిటన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హొస్సేన్ ఎమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షక్ మహేదీ హసన్, రిషాద్ హొస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తన్‌జీమ్ ఎ హసన్, తన్‌జీమ్ ఎ హసన్.ఇటలీ టీ20 జట్టు: వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేంటి, జస్‌ప్రీత్ సింగ్, గ్రాంట్ స్మత్స్, గ్రాంట్ స్మత్స్.నేపాల్ టీ20 జట్టు: రోహిత్ పౌడెల్ (కెప్టెన్), దీపేంద్ర సింగ్ ఎయిరి, సందీప్ లామిచానే, కుశాల్ ఆసిఫ్ షేక్, సందీప్ జోరా, ఆరిఫ్ షేక్, బసీర్ అహ్మద్, సోంపాల్ కమీ, కరణ్ కెసి, నందన్ యాదవ్, గుల్షన్ ఝా, బి షేర్ రాజభమ్సి, లోకేశ్ రాజభంసీ, లోకేశ్‌కెనడా టీ20 జట్టు: దిల్‌ప్రీత్ బజ్వా (కెప్టెన్), అజయ్‌వీర్ హుండాల్, అన్ష్ పటేల్, ధిల్లాన్ హెలిగర్, హర్ష్ ఠాక్రే, జస్కరన్‌దీప్ భట్టర్, కలీమ్ సనా, కన్వర్‌పాల్ తత్గూర్, నవనీత్ ధలీవాల్, నికోలస్ కిర్టన్, రవీందర్‌పాల్ సింగ్, సాద్ బిన్ యూ జాఫ్రే, శివంబ్రా శర్మ, మోబ్రా షర్యస్ యువరాజ్ సమ్రా.భారత టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ కీపర్ (వాషింగ్‌టన్ కీపర్), క్వింగ్టన్ కీపర్ రింకూ సింగ్.



# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ!

టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే అత్యధిక హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 5వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డ్ సాధించాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా అభిషేక్ శర్మ ఈ ఫీట్ సాధించాడు.అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే హాఫ్ సెంచరీ సాధించడం అభిషేక్ శర్మకు ఇది 8వ సారి. ఈ క్రమంలో అతను ఇంగ్లండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వెస్టిండీస్ ప్లేయర్ ఎవిన్ లూయిస్‌లను అధిగమించాడు. ఈ ముగ్గురు బ్యాటర్లు 25 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు.న్యూజిలాండ్‌పై అత్యంత వేగంగా భారత బ్యాటర్ నమోదు చేసిన టీ20 హాఫ్ సెంచరీ కూడా ఇదే. ఈ క్రమంలో అతను కేఎల్ రాహుల్, రోహిత్ శర్మల రికార్డ్‌ను అభిషేక్ శర్మ అధిగమించాడు. ఈ ఇద్దరూ 23 బంతుల్లో న్యూజిలాండ్‌పై హాఫ్ సెంచరీ సాధించగా.. అభిషేక్ శర్మ 22 బంతుల్లో హాఫ్ సెంచరీ బాది ఈ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు.ఈ మ్యాచ్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన అభిషేక్ శర్మ తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌తో 84 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అతని విధ్వంసంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోర్ చేసింది.

# ప్రపంచకప్ గెలవాలంటే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా ఉండాలి

### మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ సూచన

సీసీ వన్డే ప్రపంచకప్ 2027లో టీమిండియా విజేతగా నిలవాలంటే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అన్నాడు. అసలు కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో 2–1తో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలిచింది. దాంతో టీమ్‌మేనేజ్‌మెంట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పరాజయం నేపథ్యంలో ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మనోజ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించాల్సిన అవసరం ఏం ఉంది? ఇప్పటికీ రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగి ఉంటే న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఫలితం మరోలా ఉండేది. ఎందుకంటే రోహిత్ శర్మ సారథ్యంలో భారత్



ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పుడు జట్టు సరైన దిశలో నడుస్తుందని నేను భావించాను.ఇప్పటికీ మించిపో యిందేమీ లేదు. రోహిత్ శర్మకు తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలి. వన్డే ప్రపంచకప్ సమీపిస్తున్న తరుణంలో బీసీసీఐ తన తప్పును తెలుసుకొని సరిదిద్దుకోవాలి. ఇది ప్రపంచకప్‌కు సంబంధించిన విషయం. ఏదో ఒక ద్వైపాక్షిక సిరీస్ లేదా సాధారణ టోర్నీ గురించి మనం మాట్లాడటం లేదు. దేశం గర్వించే మెగా టోర్నీ కోసం అనుభవం కలిగిన సారథి అవసరం.రోహిత్ శర్మకు అపారమైన అనుభవం ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా అనుభవం లేదు. రోహిత్ అతని కంటే చాలా ముందున్నాడు. అనుభవం కలిగిన కెప్టెనా? కాదా? అనేది వారి ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పులు, ఏ బౌలర్‌తో ఏ ఎండ్ నుంచి బౌలింగ్ చేయిస్తున్నారు? అనే విషయాలతో తెలిసిపోతుంది.హిత్ శర్మ.. శుభ్‌మన్ గిల్ కంటే ఎంతో గొప్ప సారథి. అందుకే హిట్ మ్యాన్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో కూడా భారత్ ప్రపంచకప్ గెలవవచ్చు. కానీ రోహిత్‌తో పోల్చినప్పుడు అతను అనుభవం లేని కెప్టెన్‌గా కనిపిస్తున్నాడు. గిల్ కెప్టెన్సీలో కంటే రోహిత్ సారథ్యంలో టీమిండియా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు.

# హార్దిక్ పాండ్యాపై ఆకాశ్ చోప్రా ప్రశంసల జల్లు



హార్దిక్ పాండ్యాపై మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ప్రశంసల జల్లు కురిపించాడు. హార్దిక్ పాండ్యాలా బంతితో పాటు బ్యాట్‌తో రాణించే ఆటగాడు ఈ ప్రపంచంలోనే లేడని కొనియాడాడు. అతను లేకుంటే టీమిండియా కాంబినేషన్ అసంపూర్ణమని అభిప్రాయపడ్డాడు.హార్దిక్ పాండ్యాతోనే టీమిండియాకు సరైన కాంబినేషన్ లభిస్తుందని తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియా తమ చివరి ద్వైపాక్షిక టీ20 సిరీస్‌కు సిద్ధమైంది. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. టీమ్ కాంబినేషన్‌ను ÷నైల్ చేసేందుకు మేనేజ్‌మెంట్ ఈ సిరీస్‌ను వాడుకోనుంది.ఈ సిరీస్ నేపథ్యంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. టీమిండియాకు హార్దిక్ పాండ్యా ఎంత కీలకమో వివరించాడు. 'హార్దిక్ పాండ్యా లేకుంటే టీమిండియా కాంబినేషన్ అసంపూర్ణంగా ఉంటుంది. ఈ ప్రపంచంలోనే హార్దిక్ లాంటి ఆటగాడు మరొకరు లేరు.

# టీమ్ ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కీలక మార్పులు

న్యూజిలాండ్‌తో బుధవారం నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌కు సంబంధించి టీమ్ ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. గాయం కారణంగా దూరమైన తిలక్ వర్మ స్థానంలో నెంబర్ 3లో ఎవరు ఆడతారనే ఉత్కంఠకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెరదించారు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉన్నప్పటికీ, ఇషాన్ కిషన్‌కే ఆ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్మెంట్ నిర్ణయించింది.భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య నాగ్‌పూర్ వేదికగా జరగనున్న మొదటి టీ20 మ్యాచ్‌కు ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. గాయపడిన తిలక్ వర్మ స్థానంలో ఇషాన్ కిషన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని ఆయన స్పష్టం చేశాడు. నిజానికి తిలక్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ జట్టులోకి వచ్చినప్పటికీ, ఇషాన్‌ను ఎంచుకోవడానికి గల కారణాన్ని సూర్య వివరించాడు.'ఇషాన్ కిషన్ మా టీ20 ప్రపంచకప్ 2026 జట్టులో సభ్యుడు. ప్రపంచకప్ జట్టులో ఉన్న ఆటగాళ్లకు తగినన్ని అవకాశాలు ఇవ్వడం మా బాధ్యత. అందుకే అతను మూడో స్థానంలో బరిలోకి దిగుతాడు' అని సూర్య పేర్కొన్నారు. ఇషాన్ గత ఏడాదిన్నర కాలంగా భారత్ తరపున ఆడకపోయినప్పటికీ, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడని సూర్య కితాబు ఇచ్చాడు.శ్రేయస్ అయ్యర్ ఒక స్పెషలిస్ట్ బ్యాటర్ అయినప్పటికీ, అతను కేవలం తిలక్ వర్మకు తాత్కాలిక రీప్లేస్‌మెంట్‌గా మాత్రమే మొదటి మూడు



మ్యాచ్‌లకు ఎంపికయ్యాడు. కానీ ఇషాన్ కిషన్ ఇప్పటికే ప్రపంచకప్ ప్రధాన జట్టులో ఉండటంతో, టీమ్ కాంబినేషన్ దృష్ట్యా అతనికే ఓటు వేశాడు. ఒకవేళ 4 లేదా 5వ స్థానాల గురించి చర్చ జరిగితే సమీకరణాలు వేరుగా ఉండేవని, కానీ ప్రస్తుతం నెంబర్ 3కి ఇషానే సరైన ఎంపిక అని కెప్టెన్ స్పష్టం చేశాడు.తన స్వంత బ్యాటింగ్ స్థానం గురించి మాట్లాడుతూ.. సూర్యకుమార్ తాను ఏ స్థానంలోనైనా ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 'నాకు నెంబర్ 4లో మెరుగైన రికార్డు ఉంది. కానీ, జట్టు అవసరాలను బట్టి నెంబర్ 3లో కూడా ఆడగలను. ఒకవేళ సంజూ శాంసన్ అవుట్ అయితే, పరిస్థితిని బట్టి రైట్ హ్యాండ్ బ్యాటర్ అవసరమైతే నేనే ముందుకు వెళ్తాను' అని అన్నాడు.గత కొద్దికాలంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న సూర్య, తన సహజ సిద్ధమైన ఆట తీరును మార్చుకోనని తేల్చి చెప్పాడు. 'నాకు పరుగులు రాకపోవచ్చు, కానీ నా శైలిని మార్చుకోలేను. గత 3–4 ఏళ్లుగా నాకు సక్సెస్ ఇచ్చిన పద్ధతిలోనే బ్యాటింగ్ చేస్తాను. నెట్స్‌లో నేను ఎప్పుడూ ఆడేలాగే ఆడుతున్నాను' అని ధీమా వ్యక్తం చేశాడు.వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని సూర్య గుర్తు చేశాడు. 'నేను టెన్నిస్ లేదా టీటీ లాంటి వ్యక్తిగత క్రీడలు ఆడితే నా ఫామ్ గురించి ఆందోళన చెందేవాడిని. కానీ ఇది టీమ్ గేమ్. 14 మంది ఆటగాళ్లను చూసుకోవాల్సిన బాధ్యత కెప్టెన్‌గా నాపై ఉంది. జట్టు గెలిస్తే నేను సంతోషిస్తాను' అని ముగించాడు.

# సోషల్ మీడియా విమర్శలకు దూరం

## దురంధర్ మూవీపై సారా అర్జున్



ఇటీవల సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్' విజయం ఎంతటి హాట్ టాపిక్‌గా మారిందో.. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం కూడా అంతే వైరల్ అయ్యింది. రణ్‌వీర్ సింగ్ , సారా అర్జున్ మధ్య 20 ఏళ్ల వయసు తేడా ఉండడంతో ఈ సినిమా టీజర్ వచ్చినప్పటినుంచే విమర్శలు మొదలయ్యాయి. తాజాగా దీనిపై సారా అర్జున్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఇలాంటి విషయాలు పట్టించుకోను అని అన్నారు. ఇవన్నీ సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలే కదా.. నేను సామాజిక మాధ్యమాల్లో పెద్దగా యాక్టివ్‌గా ఉండను. అందుకే అవి నా వరకు రాలేదు. అయినా.. ఒక విషయంపై ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. 'మనం ప్రశాంతంగా ఉందాం.. పక్కవారిని ప్రశాంతంగా ఉండనిద్దాం' అనే సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. పాటిస్తాను. నాకు 'ధురంధర్' కథ నచ్చింది. ఆ కథకు నేను న్యాయం చేస్తానని అనిపించింది. అందుకే ఓకే చేశా. బహుశా దీనిగురించి టీజర్ వచ్చినప్పుడే మాట్లాడుకున్నారు. నేను ఆ సమయంలో అసలు ఫోన్ చూడలేదు' అని చెప్పారు. 'నేను చదువుకున్న బోర్డింగ్ స్కూల్‌లో మాకు ఫోన్ లేదు. బయటకు వచ్చిన దగ్గర నుంచి వరుస సినిమాలతో బిజీగా ఉన్నా. అందుకే సోషల్ మీడియా అలవాటు కాలేదు. ఏదైనా పోస్ట్ చేయాలనుకున్నప్పుడు చేస్తానంతే. వినోదం కోసం ఇతర మార్గాలు ఎంచుకుంటా. విరామ సమయంలో ట్రిప్‌లకు వెళ్తుంటా. నేను ఒకేచోట ఎక్కువ రోజులు ఉండలేను' అని సారా అర్జున్ చెప్పారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధురంధర్' గతేడాది డిసెంబర్ 5న విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికీ థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,283 కోట్లు వసూలు చేసింది.

----



# నవీన్ చంద్ర హనీ మూవీ

నవీన్ చంద్ర కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హనీ'. ఈ సినిమాకు కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. టీజర్ చూస్తుంటే.. ఈ చిత్రం నిజ జీవిత సంఘటనల ఆధారంగా, సమాజంలోని మూఢనమ్మకాలు మరియు అంధ విశ్వాసాల నేపథ్యంలో రూపొందింది. సాధారణ హారర్ సినిమాలకు భిన్నంగా, కేవలం భయపెట్టడమే కాకుండా ఒక మార్మిక ప్రపంచాన్ని ఈ టీజర్‌లో ఆవిష్కరించారు. చీకటి, నిశ్శబ్దం, మర్మమైన శక్తుల కలయికతో దర్శకుడు కరుణ కుమార్ వెన్నులో వణుకు పుట్టించే విజువల్స్‌ను వెండితెరపైకి తీసుకొస్తున్నారు. ప్రధాన పాత్రలో నవీన్ చంద్ర నటన, దివ్య పి÷–లళై, దివి, రాజా రవీంద్రల గూఢమైన పాత్రలు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తున్నాయి. అజయ్ అరసాడ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన బలమని చెప్పవచ్చు. నాగేష్ బానెల్ సినిమాటోగ్రఫీ, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటింగ్ ఈ చిత్రానికి సాంకేతిక హంగులను జోడించాయి. సైకలాజికల్ డెప్త్ మరియు సోషల్ రిలవెన్స్ ఉన్న ఈ 'హనీ' చిత్రం ఫిబ్రవరి 6న థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది.

# జూనియర్ ఎన్టీఆర్ కు స్వల్ప అనారోగ్యం.. షూటింగ్ కు బ్రేక్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. కొన్ని నెలల గ్యాప్ తర్వాత ఇటీవల షూటింగ్ ను తిరిగి ప్రారంభించిన చిత్రబృందం, హైదరాబాద్‌లో నైట్ షెడ్యూల్‌లో జెట్ స్పీడ్‌తో షూటింగ్ నిర్వహిస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ టోవినో థామస్, సీనియర్ నటుడు బిజూ మీనన్ కీలక పాత్రలను పోషిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ భారీ ప్రాజెక్ట్ ను నిర్మిస్తోంది.అయితే తాజాగా షూటింగ్ కు స్వల్ప బ్రేక్ పడింది. గత కొన్ని రోజులుగా ఎన్టీఆర్ స్వల్ప జలుబుతో బాధపడుతున్నట్లు సమాచారం. ఆరోగ్య సమస్య పెద్దది కాకపోయినా, పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతో యూనిట్ షూటింగ్ ను తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పటికే కొన్ని కారణాల వల్ల ఆలస్యమైన ఈ సినిమా షూట్ కు మరోసారి బ్రేక్ పడినా, ఇది కేవలం ఒకటి లేదా రెండు రోజులకు మాత్రమేనని యూనిట్ స్పష్టం చేసింది. త్వరలోనే షూటింగ్ మళ్లీ ప్రారంభమవుతుందని సమాచారం.ప్రశాంత్ నీల్ ఈ సినిమాను హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారు. మొదట 2026 జనవరి 26న విడుదల చేస్తామని ప్రకటించినా, షూటింగ్ ఆలస్యం కారణంగా రిలీజ్‌ను 2027కి వాయిదా వేశారు.



# పవన్ సార్.. ప్రధాని స్థాయికి

## నటి నిధి అగర్వాల్

తన సినిమాల విడుదల సమయాల్లోనే కాకుండా తరచూ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటూ ఉంటారు నటి నిధి అగర్వాల్. తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని పవన్ కల్యాణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పవన్ కల్యాణ్ ఎంతోమందికి దేవుడితో సమానం. ఆయనంటే అంత క్రేజ్ ఉంది. అలాంటి అభిమానం కొందరికి మాత్రమే సొంతం. ఆయన కూడా అభిమానులను అలానే చూసుకుంటారు. ఆయనతో కలిసి వర్క్ చేసేటప్పుడు నేను ప్రత్యక్షంగా చూశాను. కలిసిన అందరితో బాగా మాట్లాడతారు. 'హరిహర వీరమల్లు'కు వర్క్ చేసే సమయంలో చాలా మంది నా దగ్గరకు వచ్చి 'మీరు మా దేవుడితో వర్క్ చేస్తున్నారు' అని అనేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటారు. వందశాతం కష్టపడతారు. ఎలాంటి విషయాన్నైనా ధైర్యంగా చెబుతారు. నిజాయతీగా ఉంటారు. సినిమాలతో సంబంధం లేకుండా ప్రజలు ఆయన్ని ఇష్టపడతారు. భవిష్యత్తులో ఆయన ప్రధాని అయినా ఆశ్చర్యపడను' అని నిధి అన్నారు.ఒకరిని ఉన్నతస్థానాలకు తీసుకెళ్లడానికి కాకుండా.. తొక్కేయడానికి భారీగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నటీనటులకు కూడా ఎమోషన్స్ ఉంటాయి. నెగెటివ్ ప్రచారం వల్ల మానసికంగా కుంగిపోతారు. వాళ్లతో పాటు వాళ్ల కుటుంబాలు కూడా ఎంతో బాధను అనుభవిస్తాయని నిధి ఆవేదన వ్యక్తం చేశారు.

---------



# చిరంజీవి సినిమాలో కృతి శెట్టి

సినిమాల్లో ఒక హిట్ కొట్టడం కంటే ఆ హిట్‌ను కొనసాగిస్తూ అవకాశాలు దక్కించుకోవడమే అసలైన సవాల్. ఈ విషయాన్ని చాలా మంది హీరోహీరోయిన్ల కెరీర్ స్పష్టంగా చెబుతుంది. ఇప్పుడు అదే పరిస్థితిని ఎదుర్కొంటున్న హీరోయిన్ కృతిశెట్టి గురించి టాలీవుడ్‌లో మళ్లీ చర్చ మొదలైంది. 'ఉప్పెన' సినిమాతో ఒక్కసారిగా స్టార్‌డమ్ తెచ్చుకున్న కృతి... ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసినా ఆశించిన స్థాయి విజయాలు మాత్రం దక్కలేదు. మంచి నటిగా గుర్తింపు ఉన్నప్పటికీ, కమర్షియల్‌గా పెద్ద హిట్ లేకపోవడంతో ఆమె కెరీర్ కొంత స్లో అయిందనే చెప్పాలి. అయితే ఇప్పుడు ఆమెకు మరోసారి భారీ అవకాశం దక్కినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.ఇటీవలే 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి... తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు. దర్శకుడు బాబీతో చిరు మరోసారి కలిసి పనిచేయనున్నారు. ఈ సినిమా ఈ నెలలో లాంచ్ అయ్యే అవకాశముండగా, మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని సమాచారం.





